# జెండా ఆవిష్కరణ చేసిన పాల సంఘం చైర్మన్ మల్లేష్

ఆలేరు, ఆగస్టు 15(తీన్మార్ న్యూస్): 75వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం మండలంలోని రాఘవపురంలో పాల సంఘం చైర్మన్ కరికే మల్లేష్ జెండా ఆవిష్కరణ చేయగా. గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్ బక్క రామ్ ప్రసాద్ జెండా ఆవిష్కరణ చేశారు. కొలనుపాకలో సర్పంచ్ లక్ష్మీప్రసాద్ రెడ్డి. కొల్లూరులో సర్పంచ్ కోటగిరి జయమ్మ, తూర్పు గూడెం లో వంగాల శ్రీశైలం, సాలాజి పేటలో బండ పద్మ పర్వతాలు, మదనపల్లిలో కోటగిరి పాండరి, ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రజిత, శ్రీశైలం, నరేష్, పంచాయతీ కార్యదర్శి తిరుమల ఆచారి, అంగన్వాడీలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# స్వతంత్ర వేడుకల్లో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాకిటి శ్రీహరి





మక్తల్, ఆగస్టు 15(తీన్మార్ న్యూస్): నారాయణపేట జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు స్వతంత్ర వేడుకలను నిర్వహించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ ఈ కార్యక్రమంలో మక్తల్ నియోజకవర్గ నేత నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాకిటి శ్రీహరి పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం మిఠాయిలు తినిపించుకొని సంబరాలు జరుపుకున్నారు. స్వాతంత్ర సమయంలో కాంగ్రెస్ పార్టీ దేశం కోసం చేసిన త్యాగాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కమిటీ సభ్యులు సీనియర్ నాయకులు వివిధ హోదాల నాయకులు మరియు కాంగ్రెస్ పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ జెండా ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే బాలు నాయక్

దేవరకొండ, ఆగస్టు 15(తీన్మార్ న్యూస్): దేవరకొండ నియోజకవర్గం లోని కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో మండల పార్టీ అధ్యక్షులు లోకసాని శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలో ముఖ్య అతిథులుగా హాజరై జెండా ఆవిష్కరించిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దేవరకొండ మాజీ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు పిఏసిఎస్ చైర్మన్ వేణుధార్ రెడ్డి, పీసీసీ సీనియర్ నాయకులు సిరాజ్ ఖాన్, మాజీ కౌన్సిలర్ అమర్, వాసు, సుగుణయ్య, ప్రసాద్, ఆనంద్, పిల్లి వెంకటయ్య, రవీందర్ రెడ్డి, నర్ర బాలు, ఎన్ ఎస్ యు ఐ నియోజకవర్గం అధ్యక్షులు నేనావత్ కుమార్ నాయక్, మెయిన్ పాషా, రాములు, హాథిక్, హరి నాయక్, తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే చిట్టెం



మక్తల్, ఆగస్టు 15(తీన్మార్ న్యూస్): స్వతంత్ర దినోత్సవ సందర్భంగా నారాయణపేట జిల్లా, మక్తల్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి మహాత్మా గాంధీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు ప్రాణాలర్పించిన మహనీయులను స్పందించుకుంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

పెబ్బేరు, ఆగస్టు 15(తీన్మార్ న్యూస్): 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పెబ్బేరు పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెబ్బేరు మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో 77వ స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండా ఎగురవేసి వందనం చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ప్రభుత్వ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలో విద్యార్థులతో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. చిన్నారులు తమ వేషాదరణతో అందరిని ఆకట్టుకున్నారు. పలువురు విద్యార్థులు మహాత్మాగాంధీ, సుభాష్ చంద్రబోస్, జవహర్‌లాల్ నెహ్రూ, మదర్ థెరిసా, భరతమాత, అంబేద్కర్ వంటి వేషధారణలలో పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ ఊరేగింపును ప్రజలు ఆసక్తిగా తిలకించారు. ప్రజలు, విద్యార్థుల్లో స్వాతంత్ర్య దినోత్సవం స్ఫూర్తిని నింపాలనే ఆలోచనతోనే ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయా ఉపాధ్యాయులు తెలిపారు. పెబ్బేరు తహశీల్దారు కార్యాలయం వద్ద తహశీల్దార్ లక్ష్మీ, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి ఆవుల శైలజ, మున్సిపల్ కార్యాలయం వద్ద చైర్మన్ ఎద్దుల కరుణ శ్రీ, పోలీసు స్టేషన్ ఆవరణలో ఎస్ఐ జగదీశ్వర్, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏఓ చంద్రమౌళి,




ప్రెస్ క్లబ్ కార్యాలయంలో అధ్యక్షుడు నాగిరెడ్డి, సింగిల్ విండో కార్యాలయంలో చైర్మన్ కోదండరాంరెడ్డి అలాగే ఆయా గ్రామ పంచాయతీలో సర్పంచులు జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకున్నారు. మిఠాయిలు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి చేయూత

## – రేపు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఆదుకుంటామని హామీ

## – మాజీ మంత్రివర్యులు ఏఐసీసీ కార్యదర్శి

పెబ్బేరు, ఆగస్టు 15(తీన్మార్ న్యూస్): పాతపల్లిగ్రామంలో ఈరోజు అనారోగ్యంతో పి.నారయణ మరణించిన విషయం తెలుసుకున్న మాజీ మంత్రివర్యులు ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ జి చిన్నారెడ్డి మృతుడి భౌతిక దేహం పై పూలమాలవేసి నివాళులర్పించారు. దహన సంస్కారాల ఖర్చు నిమిత్తం రూ.5000/– రూపాయలు వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. వారి కుటుంబ దిన పరిస్థితిని చూసి చలించి రేపు భవిష్యత్తులో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఐదులు లక్షల ఇల్లు గృహ నిర్మాణానికి, పిల్లల చదువులు చూసుకుంటామని వారికి ధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి, బిసి సెల్ జిల్లా చైర్మన్ కోట్ల రవి, మాజి కౌన్సిలర్ కృష్ణబాబు, జిల్లా కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ చంద్రశేఖర్, ఎన్ఎస్యుఐ మండల అధ్యక్షుడు అనిల్, దిలీప్ యాదవ్,



పాతపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

# టంగుటూరు గ్రామంలో వాటర్ ప్లాంట్ ప్రారంభించిన బీర్ల ఐలయ్య

ఆలేరు, ఆగస్టు 15(తీన్మార్ న్యూస్): ఆలేరు మండలంలోని టంగుటూరు గ్రామంలో మంగళవారం టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బీర్ల ఐలయ్య చేతుల మీదుగా బీర్ల ఫౌండేషన్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీ నాయకులు బీర్ల ఐలయ్య గారికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గంలో జరగబోయే ఎలక్షన్లలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమని అన్నారు. భావి ప్రధాని రాహుల్ గాంధీ రైతుల కోసం రైతు డిక్లరేషన్ చేయడం జరిగిందని, దీని ద్వారా రాబోయే రోజుల్లో రైతులకు పెద్దపీట వేయనున్నట్లు తెలిపారు. అదే విధంగా హైదరాబాదులో ప్రియాంక గాంధీ యువతకు యువ డిక్లరేషన్ చేయడం జరిగిందని, ఈ యువ డిక్లరేషన్ వల్ల యువకులకు పెద్దపీటవేయునట్లు తెలిపారు. ప్రజలందరి ఆశీర్వాదం వల్ల కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 500 కే గ్యాస్,ఇందిరమ్మ ఇల్లు, ఇలాంటి అనేక రకాల సంక్షేమ పథకాలను కాంగ్రెస్ పార్టీ ఇస్తుందని తెలిపారు. దీంతోపాటు ఆలేరు నియోజకవర్గం లో బీర్ల ఫౌండేషన్ సౌజన్యంతో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టామని, ఆలేరు నియోజకవర్గం లో కరోన సమయంలో ప్రతి గడపకు నిత్యవసర



వస్తువులు మాస్కులు అందజేశామన్నారు. అదేవిధంగా ప్రతి గ్రామానికి మంచినీటిని అందజేయాలని, పలు గ్రామాలకు వాటర్ ఫిల్టర్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దీంతో పాటు నియోజకవర్గంలో బీర్ల ఫౌండేషన్ సౌజన్యంతో సుమారు నాలుగు అంబులెన్సులు ప్రజలకు సేవలందిస్తున్నాయని పేర్కొన్నారు. కావున ఆలేరు నియోజకవర్గంలో ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడానికి మీ అందరి ఆశీర్వాదం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గంధ మల్ల అశోక్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేశ్వర రాజ్, తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ ఎస్ఆర్ఎస్పి కాలువ నిర్మాణ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే కందాల



పాలేరు, ఆగస్టు 15(తీన్మార్ న్యూస్): కూసుమంచి మండలంలోని గన్యాతండా సమీపంలో కోర్టు వివాదంలో ఉన్న ఎస్సారెస్పీ రెండవ 7ఆర్ కాలువ పెండింగ్ కాలువ నిర్మాణ పనులను మంగళవారం పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోర్టు వివాదం నుంచి పరిష్కారింపజేసి రైతులకు రావలసిన రూ,1.63 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలో జమ చేసి పనులకు పునఃప్రారంభం చేశారు.

ఈ కాలువ నిర్మాణంతో నాలుగు గ్రామ పంచాయతీలకు సుమారు 6000 ఎకరాలకు సాగునీరు అందుతుందని ఎమ్మెల్యే కందాల అన్నారు. ఈ కాలువ నిర్మాణం చేపట్టినందుకు ఎమ్మెల్యే కందాలకు రైతులు కృతజ్ఞతలు తెలిపారు. ఐబి సిఈ శంకర్ నాయక్, ఈఈ మంగళ పూడి వెంకటేశ్వర్లు, డిఈలు మధు, రత్నకుమారి, ఎంపీపీ బానోత్ శ్రీనివాస్ నాయక్, ఆర్ఎస్ఎస్ అధ్యక్షులు బానోత్ రామ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# చెరువు కట్టను తొలగించిన వ్యక్తిపై కేసు నమోదు

పాలేరు, ఆగస్టు 15(తీన్మార్ న్యూస్): మండలంలోని నేలపట్ల గ్రామ రెవెన్యూ పరిధిలోని మాలకుంట ఆయకట్టు రైతులకు ఉపయోగపడే చిన్న చెరువు. ఇదే గ్రామానికి చెందిన ఎర్రబోయిన సురేష్, మాలకుంట కట్టను అక్రమంగా తొవ్వి తన సొంత ఇంటి నిర్మాణంలో మట్టిని ఉపయోగించి అక్రమానికి పాల్పడ్డారు. కట్ట లేకపోవడం వల్ల వర్షాల ప్రభావంతో వచ్చిన వరదతో తీవ్ర స్థాయిలో ఆయకట్టు రైతులకు నష్టం వాటిల్లింది. ఈ విషయం ఎర్రబోయిన సురేష్ ను రైతుకు నిలతీస్తే తహశీల్దార్ నాకు పర్మిషన్ ఇచ్చారు, మీకు అవసరం లేదు వాగ్వివాదం చేశారు. ఈ విషయంపై రైతులు ఐబి డిపార్ట్మెంట్, ఎంఆర్ఓ కి ఫిర్యాదు చేయగా సురేష్ ని మందలించి, రైతులకు నష్టపరిహారం కట్టించి త్వరగా కట్టను పునరుద్ధరించాలని చెప్పారు. అందుకు ఒప్పుకున్న సురేష్ త్వరగా కట్టను పునరుద్ధరించి, రైతులకు నష్టపరిహారం కట్టిస్తా అని చెప్పారు. తాత్కాలికంగా మట్టి పోశాడు కానీ రైతులకు



నష్టపరిహారం కట్టించ లేను అని మాట దాట వేశాడు. దీనిపై పోలిస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా సురేష్ పై పోలీసులు కేసు నమోదు చేశారు.

# జూరాల మైనర్ కాలువ పూడ్చి వేత

## సాగునీరు అందక బీడు వారుతున్న పంటపొలాలు

## – చోద్యం చూస్తున్న జూరాల అధికారులు



పెబ్బేరు, ఆగస్టు 15(తీన్మార్ న్యూస్): పెబ్బేరు మండలం సూగురు గ్రామం రామేశ్వరాపూర్ శివారు లోని జూరాల కాలువ డీ 19 మైనర్ కాలువ గత 12 ఏళ్లుగా వుంది. ఈ మైనర్ కాలువ ద్వారా అనేక మంది రైతులు చాకలి జయరాములు, మద్దిలేటి, ఎల్లయ్య, మన్నెమ్మ, బాగ్యమ్మ అనేక మంది రైతులు

పంటలు పండిస్తున్నారు. కాగా ఇటీవల గ్రామానికి చెందిన రైతు సయ్యద్ ఆరిఫుద్దిన్ అలియాస్ ముజాకర్ తన పొలంలో 12 ఏళ్లుగా వున్న జూరాల మైనర్ కాలువను కొత్తగా పెట్టిన పండ్ల తోట పాడవుతుందని రైతులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా పూడ్చివేసారు. ఈ ఏడు వానలు ఆలస్యంగా రావడంతో రైతులు ఆలస్యంగా ఈ విషయం గమనించారు. కాలువ అనేక మంది రైతులకు తప్పనిసరి కావడంతో ఈ విషయాన్ని కొందరు రైతులు పీజేపీ డీఈ భావన దృష్టికి తీసుకెళ్లారు. డీఈ కాలువ విషయం ఎంక్వైరీ చేయమని పెబ్బేరు ఏఈ మతీన్ ను ఆదేశించారు. జూరాల కాలువను పరిశీలించిన ఏఈ మరియు వర్క్ ఇన్స్పెక్టర్ లు కాలువ పూడ్చిన



రైతును వెనక్కు వేసుకొని బాధిత రైతులను భయపెట్టారు. మీకు కాలువ కావాలంటే మేము ఏమి చేయలేము అని మీరు కాలువ పూడ్చిన రైతు కూర్చొని మాట్లాడుకోవాలి అని చెప్పి అక్కడినుంచి వెళ్లి పోయారు. బాధిత రైతులు కాలువ పూడ్చిన రైతును కాలువ కోసం అడిగితే తన డిమాండ్ లు ఒప్పుకుంటునట్లు బాండ్ పేపర్ మీద అందరూ రైతులు సంతకాలు చేసి ఇస్తేనే కాలువ ఇస్తానని షరతు పెట్టాడు. సర్కారు కాలువ 12 ఏళ్లుగా వుందని దాన్ని పూడ్చి వేయడమే నేరం అని బాధిత రైతులు చెబుతున్నారు. చిన్న సమస్యను జూరాల అధికారులు పరిష్కరించకుండా రైతులు గొడవ చేసుకుని తలలు పగుల కొట్టుకునే విధంగా నిర్లక్ష్య ధోరణిలో వున్నారని ఆరోపించారు. కాలువ స్థానంలో తన పొలంలో పైపు లైన్ వేసుకోవాలని తన పండ్ల తోటలో మొక్కలు దెబ్బతింటే రైతులు నష్ట పరిహారం చెల్లించాలని బాండ్ పేపర్ మీద సంతకాలు చేసి ఇవ్వాలన్న డిమాండ్ చూసి రైతులు నివ్వెర పోతున్నారు. ఇదే విషయాన్ని పెబ్బేరు పోలీసులకు పిర్యాదు చేసినా పోలీసులు సైతం కాలువ పూడ్చిన రైతు డిమాండ్ లు ఒప్పుకోవాలని చెప్పడం విశేషం. దీంతో రైతులు న్యాయం కోసం జిల్లా కలెక్టర్, జూరాల ఉన్నతాధికారులను కలిసేందుకు సిద్ధం అవుతున్నారు.

# కొన్ని నెలల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుంది

## – కాంగ్రెస్ నాయకుడు రాంరెడ్డి శ్రీ చరణ్ రెడ్డి



పాలేరు, ఆగస్టు 15(తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో మరి కొన్ని నెలల్లో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాకా అన్ని సమస్యలను పరిష్కరిస్తామని కాంగ్రెస్ యువ నాయకుడు రాంరెడ్డి శ్రీ చరణ్ రెడ్డి అన్నారు . మంగళవారం కూసుమంచి మండలంలో ఆయన పర్యటించారు. పర్యటనలో భాగంగా పాలేరు గ్రామంలోని సీనియర్ కాంగ్రెస్ నాయకులతో మాట్లాడారు. గ్రామంలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కొన్ని నెలల్లో మన ప్రభుత్వం వస్తుందని అన్ని విధాలుగా సమస్యలు పరిష్కరిస్తామని అప్పటివరకు ఓపిక పట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సామిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, బల్లం మంగిరెడ్డి, బల్లం సోమిరెడ్డి, దాసరి వెంకన్న, బెల్లంకొండ కిరణ్, హరినాథ్, సురేష్ నాయక్, వినోద్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

తీన్మార్
తెలుగు దినపత్రిక

## అరచేతిని అడ్డుపెట్టి చైనా పురోగమనాన్ని అడ్డుకోగలరా ?

అరచేతిని అడ్డుపెట్టి సూర్య కాంతిని ఆపగలమని అనుకొనే వారు బుర్ర తక్కువ కాదు... అసలు బుర్ర లేని వారు. నా కోడి కూయక పోతే ఎలా తెల్లవారుతుందో చూస్తా అన్నాడట వెనుకటికె వడో. ఇప్పుడు సరిగ్గా అమెరికా కూడా ఇదే స్థితిలో ఉంది. జపాన్ మీద అణుబాంబును వేసి తనకు లొంగకపోతే మీకూ ఇదే గతి అని బెదిరించిన అమెరికాకు మా దగ్గర కూడా ఉంది చూడమంటూ నా లుగేళ్లలోనే చూపిన సోవియట్ నేత స్టాలిన్ సంగతి తెలిసిందే. ఇప్పుడు టెక్నాలజీ యుద్ధం నడుస్తోంది. మేము, మా మిత్ర దేశాలు మీకు అవసరమైన చిప్స్‌ను అందించకపోతే మీరెలా ముందుకు పోతారో చూస్తాం అని అమెరికన్లు విసిరిన సవాలును తాడిని తన్నేవాడుంటే వాడి తలదన్నేవాడుంటాడన్నట్లుగా చైనా స్వీకరిం చింది. శాస్త్ర–సాంకేతిక రంగాల్లో స్వావలంబన సాధించేందుకు కావలసిన చర్యలన్నింటినీ చేపట్టాలని చైనా అధినేత సీ జిన్‌పింగ్ ఒక ఉన్నత స్థాయి సమావేశంలో కర్తవ్య నిర్దేశం చేశారు. జనవరి 31న కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ సమావేశంలో దీని గురించి చర్చించారు. నెల రోజులు కూడా గడవక ముందే ఫిబ్రవరి 21న పొలిట్ బ్యూరో పూర్తిగా ఈ అంశం గురించే చర్చించి అమెరికా విసిరిన సవాలును అధిగమించేందుకు దిశానిర్దేశం చేసిందంటే దానికి ఉన్న ప్రాధాన్యతను అర్ధం చేసుకోవచ్చు. అమెరికా ఎంతకు తెగించిందంటే ఒకవేళ చైనా గనుక తైవాన్ విలీనాన్ని బలవంతంగా అమలు చేస్తే అక్కడ ఉన్న చిప్స్ ఫ్యాక్టరీలన్నింటినీ పేల్చివేస్తామని హూంకరించింది. ప్రస్తుతం అధునాతన మైక్రో చిప్స్ తయారీలో చైనా లోని కంపెనీలు తిరుగులేని ఆధిక్యతలో ఉన్నాయి. దేశీయం గా చైనాలో పరిశ్రమను అభివృద్ధి చేస్తున్నప్పటికీ చిప్స్ రూపకల్పన ఒక ఎత్తైతే వాటి తయారీకి అవసరమైన ఆధునిక యంత్ర పరికరాల తయారీ, పరిజ్ఞానంలో పశ్చిమ దేశాలు, జపాన్‌దే పైచేయి. తైవాన్, దక్షిణ కొరియా, జపాన్, అమెరికాల నుంచి ఎక్కువ భాగం చైనా దిగుమతి చేసుకుంటున్నది. ఇదే సరఫరా గొలుసు కొనసాగితే త్వరలోనే చైనా ఆర్థికంగా అగ్రగామిగా, మిలిటరీ రీత్యా మరింత పటిష్టంగా మారితే తన స్థానానికి ఎసరు వస్తుందని అమెరికా ఆం దోళన చెందుతోంది. 2018లో డోనాల్డ్ ట్రంప్ వాణిజ్య పోరు పేరుతో సాగించిన ప్రచ్ఛన్న యుద్ధంలో శాస్త్ర–సాంకేతిక పరిజ్ఞాన బదిలీ, చైనాకు అవసరమైన విడి భాగాల ఎగుమతులను అడ్డుకోవటం కూడా ఒకటి. జో బైడెన్ ఏలుబడిలో అది మరొక రూపం తీసుకుంది. తమతో పాటు ఏ దేశం కూడా చిప్స్ సాంకేతిక పరిజ్ఞానం, వాటి ఎగుమతి, తయారు చేసే యంత్రాలను చైనాకు ఇవ్వకూడదని ఇతర దేశాల మీద అమెరికా ఒత్తిడి తెస్తోంది. అలా చేస్తే విస్తారమైన చైనా మార్కెట్‌ను కోల్పోతే తమ కార్పొరేట్ల ప్రయో జనాలకు దెబ్బ అని ఒక వైపు చెబుతూనే సదరు దేశాలు అమెరికా ఒత్తిడికి లొంగుతున్నాయి. ఏడాది క్రితం బ్రిటన్ లోని అతి పెద్ద చిప్స్ తయారీ కంపెనీ న్యూపోర్ట్ వాఫర్‌లో 86 శాతం వాటా లను చైనా సంస్థ వింగ్‌టెక్‌కు విక్రయించేందుకు ఒప్పందం కుదిరింది. రెండుసార్లు భద్రతాపరమైన అంశాలపై సమీక్ష తరువాతే ఇదంతా జరిగింది. అలాంటి ఈ ఒప్పందం తమ దేశ భద్రతకు ముప్పు అంటూ బ్రిటన్ ప్రధాని రిషి సునాక్ ఇటీవల దాన్ని రద్దు చేశాడు. ఇలాంటి పరిస్థితి ఏదో ఒక నాడు ఎదురు కానుందనే ముందు చూపుతో చైనా ఇటీవలి కాలంలో శాస్త్ర–పరిశోధనా రం గంలో పెద్ద మొత్తం ఖర్చు చేస్తున్నది. స్టాటిస్టా వెల్లడించిన సమాచారం ప్రకారం 2022లో అమెరికా 679 బిలియన్ డాలర్లు కేటాయిస్తే చైనా 551, జపాన్ 182 బిలియన్ డాలర్లు కాగా ఏడవ స్థానంలో ఉన్న మన దేశం 65 బిలియన్ డాలర్లని పేర్కొ న్నది. ఈ లెక్కన త్వరలో అమెరికాను వెనక్కు నెట్టేసి చైనా ముం దుకు పోనుంది. పిండి కొద్దీ రొట్టె అన్నట్లు ఖర్చును బట్టే ఫలితాలు కూడా ఉంటాయి. మన పరిశోధనలు మాత్రం ఆవు పేడ, మూత్రం లో బంగారాన్ని కనుగొనటం చుట్టూ తిరుగుతున్నాయి. శాస్త్ర–సాంకే తిక రంగాల్లో స్వావలంబన సాధించేందుకు కావలసిన చర్యలన్నింటినీ చేపట్టాలని చైనా అధినేత సీ జిన్‌పింగ్ ఒక ఉన్నత స్థాయి సమావేశంలో కర్తవ్య నిర్దేశం చేశారు. జనవరి 31న కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ సమావేశంలో దీని గురించి చర్చించారు. నెల రోజులు కూడా గడవక ముందే ఫిబ్రవరి 21న పొలిట్ బ్యూరో పూర్తిగా ఈ అంశం గురించే చర్చించి అమెరికా విసిరిన సవాలును అధిగమించేందుకు దిశానిర్దేశం చేసిందంటే దానికి ఉన్న ప్రాధాన్యతను అర్ధం చేసుకోవచ్చు. అమెరికా ఎంతకు తెగించిందంటే ఒకవేళ చైనా గనుక తైవాన్ విలీనాన్ని బలవంతంగా అమలు చేస్తే అక్కడ ఉన్న చిప్స్ ఫ్యాక్టరీలన్నింటినీ పేల్చివేస్తామని హూంకరించింది. ప్రస్తుతం అధునాతన మైక్రో చిప్స్ తయారీలో చైనా లోని కంపెనీలు తిరుగులేని ఆధిక్యతలో ఉన్నాయి. దేశీయం గా చైనాలో పరిశ్రమను అభివృద్ధి చేస్తున్నప్పటికీ చిప్స్ రూపకల్పన ఒక ఎత్తైతే వాటి తయారీకి అవసరమైన ఆధునిక యంత్ర పరికరాల తయారీ, పరిజ్ఞానంలో పశ్చిమ దేశాలు, జపాన్‌దే పైచేయి. తైవాన్, దక్షిణ కొరియా, జపాన్, అమెరికాల నుంచి ఎక్కువ భాగం చైనా దిగుమతి చేసుకుంటున్నది. ఇదే సరఫరా గొలుసు కొనసాగితే త్వరలోనే చైనా ఆర్థికంగా అగ్రగామిగా, మిలిటరీ రీత్యా మరింత పటిష్టంగా మారితే తన స్థానానికి ఎసరు వస్తుందని అమెరికా ఆందోళన చెందుతోంది. 2012లో చైనాలో 49 వేల హైటెక్ కంపెనీలు ఉంటే 2021 నాటికి మూడు లక్షల 30 వేలకు పెరిగా యి. ప్రపంచంలో పరిశోధనకు పెద్ద మొత్తాలలో ఖర్చు చేస్తున్న అగ్రశ్రేణి రెండున్నరవేల కంపెనీలలో చైనావి 680 ఉన్నాయి. కరోనా, అమెరికా వాణిజ్య పోరు వల్ల చైనా కొన్ని ఇబ్బందులను ఎదుర్కొన్నది. రానున్న మూడు దశాబ్దాల్లో కొన్ని ఇబ్బందులు వచ్చినప్పటికీ అధునిక దేశంగా మారనున్నదని చైనా డైలీ పేర్కొన్నది. ఇప్పటి వరకు ప్రపంచ వినియోగదారులకు సరుకులు అందించిన దేశంగా ఉన్నది కాస్తా అదే ఒక ప్రధాన వినియోగదారుగా మార నున్నది. అందుకు అవసరమైన వస్తూత్పత్తికి పథకాలు వేస్తున్నది. కమ్యూనిస్టు చైనాకు ఇబ్బందులు, సవాళ్లు, వాటిని అధిగమించటం కొత్తేమీ కాదు. సాంకేతిక పరిజ్ఞానాన్నే కాదు, పెట్టుబడులను కూడా రాకుండా అడ్డుకున్న పశ్చిమ దేశాల కుట్రలను ఎదిరించి తాను ఎంచుకున్న మార్గంలో పురోగమించటంలో మరొక దేశానికి పోటీ కాదు, పోటీ లేదు. అణుబాంబు రూపొందించింది. అంతరిక్ష రంగంలో పరిశోధనలకు సోవియట్, తరువాత రష్యా మనకు అందించిన మేరకు కూడా చైనాకు ఇవ్వలేదు.













## ఆలేరు వైద్యురాలికి జిల్లా అవార్డు



ఆలేరు, ఆగస్టు 15(తీన్మార్ న్యూస్): ఆలేరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో సూపర్డెంట్ గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ నిఖిల కు 75 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మంగళవారం జిల్లాస్థాయి అవార్డు లభించింది. భువనగిరి కలెక్టరేట్లో జరిగిన కార్యక్రమంలో ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి చేతుల మీదుగా అవార్డును డాక్టర్ నిఖిల అందుకున్నారు. జిల్లాస్థాయి అవార్డు అందుకున్న నిఖిలను స్థానిక ప్రజా ప్రతినిధులు, వైద్యులు, సిబ్బందితో పాటు పలువురు అభినందించారు.

## నర్సిరెడ్డి విగ్రహానికి ఎమ్మెల్యే చిట్టెం ఘనంగా నివాళి



మక్తల్,ఆగస్టు 15 (తీన్మార్ న్యూస్): నారాయణపేట జిల్లా కృష్ణ మండలం టై రోడ్డు దగ్గర ఏర్పాటుచేసిన చిట్టెం నర్సిరెడ్డి విగ్రహానికి ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఉమ్మడిరాష్ట్రంలో సంచలనం సృష్టించిన మావోయిస్టుల కాల్పుల్లో ఎమ్మెల్యే నర్సిరెడ్డి తనయుడు వెంకటేశ్వర్ రెడ్డి తో పాటు మరో 9 మంది దుర్మరణం చెందారు దీంతో ఎమ్మెల్యే చిట్టెంతో పాటు నాయ కులు కార్యకర్తలు అభిమానులు ఘనంగా నివ్వాలని పించారు.

## బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి గా శంకరోళ్ల రవికుమార్




మక్తల్, ఆగస్టు 15(తీన్మార్ న్యూస్): బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధిగా మక్తల్ నియోజకవర్గం మాగనూర్ మండలం వర్కర్ గ్రామానికి చెందిన శంకరోల్ల రవికుమార్ ను నియమించారు. ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆలె భాస్కర్ నియామక పత్రాన్ని అందజేశారు. రవికుమార్ మాట్లాడుతూ పార్టీని అధికారంలో తీసుకురావడానికి అహర్నిశలు శ్రమిస్తూ తన వంతు కృషి చేస్తానని, మక్తల్ నియోజకవర్గ సమస్యలపై పోరాడుతానని చెప్పారు. రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్ రెడ్డి, బండి సంజయ్, డాక్టర్ కే.లక్ష్మణ్, ఈటల రాజేంద్ర, ఓబసి రాష్ట్ర అధ్యక్షులు భాస్కర్, జిల్లా అధ్యక్షుడు పడాకుల శ్రీనివాస్, సీనియర్ నాయకులు నాగూరావు నామోజీ, మక్తల్ నియోజకవర్గ కన్వీనర్ కర్నే స్వామికి ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

## పనులు త్వరగా పూర్తి చేయాలి

నారాయణపేట : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టి న 'మన ఊరు – మన బడి' పనులు త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ శ్రీహర్ష అ ధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని వీసీ హాల్‌లో పంచాయతీరాజ్ అధికారులతో సమీక్ష నిర్వహించి మాట్లాడారు. జిల్లాలో మొదటి విడతగా ఎంపికైన 174 పాఠశాలల్లో ఇప్పటి వరకు 98శాతం పనులు పూర్తి కాగా, మిగతా పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కొన్ని పాఠశాలల్లో ప్రహరి, మరుగుదొడ్ల నిర్మాణం, ఫ్లోరింగ్ పనులు చేయాల్సి ఉన్నాయని,వాటిని త్వరగా పూర్తి చేసి ఫర్నీచర్ ఏర్పాటు చేయాలన్నారు. ఇతర పాఠశాలల్లో నిర్మిస్తున్న కిచన్‌షెడ్‌లు, డైనింగ్ హాల్, గ్రామాల్లోని అభివృద్ధి వచ్చేనెల లోపు పనులు పూర్తి చేయాలన్నారు.









# ఉపాధి పనులకు కూలీలు దూరం

నారాయణపేట:ఉపాధి పనులకు వేలాది మంది కూలీలు దూరంగా ఉంటున్నారు. కూలీ జాబ్‌కార్డులు, బ్యాంకు ఖాతాలు, ఆధార్‌తో అనుసంధానం పూర్తిస్థాయిలో కాకపోవడమే ఇందుకు ప్రధాన కారణంగా అధికారులు పేర్కొంటున్నారు. ఉపాధిహామీ పనుల చెల్లింపునకు కేంద్ర ప్రభుత్వం జాబ్‌కార్డులు, బ్యాంకు ఖాతాలు, ఆధార్ అనుసంధానాన్ని తప్పనిసరి చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. జనవరి నెలాఖరులోగా పూర్తిచేయాలని గడువు విధించింది. కానీ ఇప్పటికీ పూర్తికాలేదు. కూలీల పూర్తి సమాచారం ఎన్‌ఐసీలో నమోదు చేయడం ఆలస్యమవు తోంది. ఆధార్ అనుసంధానం పూర్తికాని ఉపాధి కూలీలు పనులకు వచ్చినా వేతనం పొందలేని పరిస్థితి నెలకొంది. ఉపాధిహామీ కింద ఒక్కో గ్రామంలో కనీసం 100 మందికి పని కల్పించాలని రాష్ట్ర ఉన్నతాధికారులు జిల్లా అధికారులను ఆదేశించారు. ఖాతాల ఆధార్ అనుసంధానం పూర్తిస్థాయిలో కాకపోవటం, వేతనం అంతంత మాత్రంగానే వస్తుండటంతో ఒక్కో గ్రామంలో కనీసం 100 మందికి పని కల్పించాలన్న లక్ష్యం కూడా నెరవేరటం లేదు. 25 మంది నుంచి 43 మంది కూలీలే పనులకు వస్తున్నారు. అనుసంధానంపై ముందుగా సమాచారం ఇవ్వకపోవటం, కూలీల ఖాతాలు, ఆధార్, గతంలో పొందిన జాబ్‌కార్డుల సమాచారం సేకరించి తప్పులను సరిదిద్ది ఆన్‌లైన్‌లో నమోద చేయటంలో సమస్యలు తలెత్తినట్లు ఉపాధి హామీ అధికారులు చెబుతున్నారు. చాలా మంది కూలీల వివరాలు పొంతన లేకుండా ఉన్నాయి. ఇదివరకు



పనిచేసిన మహిళా కూలీ పెళ్లి జరిగి మరో గ్రామానికి వెళ్లిపోవడం, అక్కడి చిరునామాతో ఆధార్ అప్‌డేట్ చేసుకోవటం,. ఇంటిపేరు మారడంతో గందరగోళం నెలకొంది. అప్‌డేట్ అయిన ఆధార్ కాకుండా పాత ఆధార్ ఇవ్వడంతో సర్వర్‌లో ఆ వివరాలు కనిపించటం లేదని అధికారులు వాపోతున్నారు. జాబ్‌కార్డు, ఆధార్‌లో పేర్లు ఒకేలా ఉంటేనే ఎన్‌ఐసీ(నేషనల్ ఇన్‌ఫర్‌మేటిక్ సెంటర్)లో నమోదు చేసేందుకు వీలు ఉంటుందన్నారు. జాబ్‌కార్డులకు ఆధార్ కార్డు మాత్రమే లింక్ చేస్తున్నామని, కానీ వేతనం డబ్బులు పొందాలంటే ఖాతాను ఐకేవైసీ చేసుకోవాలని సూచిస్తున్నారు. మస్టర్‌లో ఒక కూలీ ఆధార్, బ్యాంకు ఖాతా అనుసంధానం జరగకపోయినా మిగతా కూలీల చెల్లింపులు నిలిచిపోయే ప్రమాదముందని చెబుతున్నారు.

# వేలల్లో దరఖాస్తులు.. మోక్షమెప్పుడు?



నాగర్‌కర్నూల్ :పట్టణ ప్రాంతాల్లో అనధికార ప్లాట్లకు సంబంధించి ప్రభుత్వం 2020లో దరఖాస్తులు తీసుకున్నారు. పెద్ద మొత్తంలో వీటిని స్వీకరించినప్పటికీ ఎలాంటి మార్గదర్శకాలు విడుదల చేయలేదు. దీంతో ఎక్కడికక్కడ క్రయ విక్రయాలు నిలిచిపోయాయి. మూడేళ్లుగా స్పష్టత కోసం ఎదురు చూస్తున్నారు. 2020లో ఒక్కో దరఖాస్తుదారుడి నుంచి రూ.1000 కట్టించుకున్నారు. ఎల్‌ఆర్‌ఎస్ కింద ఈ నగదు వసూలు చేశారు. అలాంటి ప్లాట్లకు రిజిస్ట్రేషన్ కాకుండా పూర్తిగా నిలిపివేశారు. మరోవైపు అనధికారిక ప్లాట్లను రెగ్యులర్ చేసేందుకు దరఖాస్తులు ఆహ్వానించడంతో వేల సంఖ్యలో వెల్లువెత్తాయి. వాటికి ఇప్పటి వరకూ మోక్షం కలగకపోవడంతో ఆర్థికంగా నష్టం వాటిల్లుతోందని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీటికి సంబంధించి మార్గదర్శకాలు విడుదల చేయాలని కోరుతున్నారు. జిల్లాలో నాగర్‌కర్నూల్, కొల్లాపూర్, అచ్చంపేట, కల్వకుర్తి పట్టణాలతోపాటు పెద్ద మండలాలు అయిన బిజినేపల్లి, తెలకపల్లి, చారగొండ ప్రాంతాల్లో బాధితులు ఎక్కువగా ఉన్నారు. నాకు ఉన్న ఎకరం భూమిలో కొన్ని ప్లాట్లను విక్రయించాం. మూడేళ్లుగా స్పష్టత కోసం ఎదురు చూస్తున్నారు. 2020లో ఒక్కో దరఖాస్తుదారుడి నుంచి రూ.1000 కట్టించుకున్నారు. ఎల్‌ఆర్‌ఎస్ కింద ఈ నగదు వసూలు చేశారు. అలాంటి ప్లాట్లకు రిజిస్ట్రేషన్ కాకుండా పూర్తిగా నిలిపివేశారు. మరోవైపు అనధికారిక ప్లాట్లను రెగ్యులర్ చేసేందుకు దరఖాస్తులుతర్వాత ఒక్కసారి వాటన్నింటిని నిలిపేశారు. ఎల్‌ఆర్‌ఎస్ కింద డబ్బు చెల్లించాను. మూడేళ్లు అవుతున్నా ఎలాంటి స్పష్టత లేదు. రిజిస్ట్రేషన్ కార్యాలయంలో క్రయ విక్రయాలు కాకుండా ఆపేశారు. స్పష్టమైన వైఖరి చెబితే బాగుంటుంది. అలాగే పొలం విక్రయించినా నాకు డబ్బులు వచ్చేవి. అటు ఇటు కాకుండా అయిపోయింది. ప్రభుత్వం దీనికి శాశ్వత పరిష్కారం చూపాలి. డబ్బులు కట్టించుకున్న ప్లాట్లకు రెగ్యులరైజ్ చేయాలి. కచ్చితమైన నిబంధనలు పెట్టి అమలు చేయాలి. డబ్బులు కట్టేందుకు సిద్ధంగా ఉన్నాం. కానీ ప్రభుత్వం ఎలాంటి ప్రకటన చేయడం లేదు. ప్లాటు కొనుగోలు చేసేందుకు 2020లో రూ.5 లక్షలు చెల్లించాను. అంతలోనే ప్రభుత్వం ఎల్‌ఆర్‌ఎస్‌కు దరఖాస్తులు చేసుకోవాలని చెప్పి రిజిస్ట్రేషన్లను నిలిపేసింది. ఇప్పుడు డబ్బులు ఇవ్వడం లేదు. అడిగితే ప్రభుత్వం నుంచి స్పష్టత వస్తే రిజిస్ట్రేషన్ చేస్తానంటున్నారు. 2020లో ఎల్‌ఆర్‌ఎస్ కింద దరఖాస్తులు చేసుకున్న వాటికి రెగ్యులరైజ్ చేసేందుకు ప్రభుత్వం నుంచి ఆదేశాలు రావాల్సిందే. ప్రభుత్వం అడిగిన వాటికి ఇటీవలే నివేదికలు పంపించాం. చాలామంది వచ్చి వెళ్తున్నారు. ప్రభుత్వం నుంచి మార్గదర్శకాలు వచ్చే వరకు తాము ఏం చేయలేం.

# విద్యుత్తు బకాయిల పంచాయితీ!

ములుగు జిల్లా: వెంకటాపురం మండలంలోని పర్శికగూడెం గిరిజనులు, విద్యుత్తుశాఖ అధికారుల మధ్య పంచాయితీ నెలకొంది. బకాయి బిల్లులు చెల్లించలేదని గిరిజన గ్రామానికి అర్ధంతరంగా సరఫరాను నిలిపివేయడం వివాదాస్పదమైంది. బిల్లుల వసూలుకు వెళ్లిన అధికారులు మీటర్లకు సంబంధించిన సర్వీసు తీగలను తొలగించడంతో గ్రామస్థులు ఇక్కట్లు పడాల్సి వచ్చింది. ఈ వ్యవహారం చర్చనీయాంశంగా మారింది. పర్శికగూడెం గ్రామంలో సుమారు 26 నివాస గృహాలు ఉన్నాయి. ఆ పల్లెకు 30కి పైగా విద్యుత్తు కనెక్షన్లను ఏళ్ల కిందటనే ట్రాన్స్‌కో అధికారులు ఇచ్చారు. గిరిజన ఉప ప్రణాళిక పరిధిలో ఉన్న ఈ గ్రామంలోని వినియోగదారుడు 100 యూనిట్ల లోపు విద్యుత్తును ఉచితంగా వినియోగించుకునేలా ప్రభుత్వం వెసులుబాటు కల్పించింది. ఆపై వినియోగానికి బిల్లులను చెల్లించాల్సి ఉంది. ప్రతి నెల మీటర్ రీడింగ్ నమోదు చేసి బిల్లులు అందించాల్సిన విద్యుత్తుశాఖ అధికారులు దాదాపు రెండేళ్లుగా ఆ ప్రక్రియ చేపట్టడం లేదని గిరిజనులు పేర్కొంటున్నారు. గ్రామీణ ప్రాంతం కావడంతో రెండు నెలలకు ఓ సారి రీడింగ్ నమోదు చేస్తూ వినియోగదారులకు బిల్లులు అందజేస్తున్నట్లు అధికారులు వాదిస్తున్నారు. ఇన్నాళ్లుగా బకాయిలు పేరుకుపోయినా ఎందుకు సమాచారం ఇవ్వలేదనేది ప్రశ్నార్థకం. బకాయి బిల్లుల వసూలుకు గాను విద్యుత్తుశాఖ వెంకటాపురం సబ్ డివిజన్‌కు చెందిన అధికారి, ఉప కేంద్రానికి చెందిన మరో అధికారి, లైన్‌మెన్లు శనివారం గ్రామానికి వెళ్లారు. ఒక్కో ఇంటికి రూ.8 వేల వరకు బకాయిలు పేరుకుపోయినట్లు వెల్లడించారు. రెండేళ్లుగా బిల్లులు ఇవ్వకుండా ఒకేసారి గుదిబండ మోపడంపై గిరిజనులు అధికారులను ప్రశ్నించినట్లు తెలుస్తోంది. పలు నివాసాలకు చెందిన మీటరు సర్వీసు వైర్లను తొలగించి స్వాధీనం



చేసుకోవడంతో వాగ్వాదం చోటుచేసుకుంది. దీంతో అధికారులు గ్రామానికి సరఫరా అందించే నియంత్రిక వద్ద ఫ్యూజు లను తొలగించారు. రాత్రంతా ఆ పల్లె ప్రజలు అంధకారంలోనే ఉండాల్సి వచ్చింది. వివాదాస్పదంగా మారడంతో సరఫరాను పునరుద్ధరించినట్లు అధికారులు పేర్కొంటున్నారు. అధికారులు చేసిన తప్పిదాన్ని కప్పిపుచ్చుకుని మమ్మల్ని ఇబ్బందులకు గురి చేశారు. ప్రతి నెల మీటర్ రీడింగ్ నమోదు చేసి బిల్లులు అందించాల్సిన విద్యుత్తుశాఖ అధికారులు దాదాపు రెండేళ్లుగా ఆ ప్రక్రియ చేపట్టడం లేదని గిరిజనులు పేర్కొంటున్నారు. గ్రామీణ ప్రాంతం కావడంతో రెండు నెలలకు ఓ సారి రీడింగ్ నమోదు చేస్తూ వినియోగదారులకురూ.వేలల్లో పేరుకుపోయిన బకాయిలు చెల్లించేందుకు గడువు కోరినా పట్టించుకోలేదు. దురుసుగా వ్యవహరించి తీగలను తొలగించారు. ఈ క్రమంలో వాగ్వాదానికి దిగాం. వెనుతిరిగి వెళుతూ గ్రామానికి పూర్తిగా సరఫరాను నిలిపివేశారు.

# అగ్ని ప్రమాదాల నివారణకు కసరత్తు

మహబూబ్‌నగర్ : అగ్ని ప్రమాదాల నివారణకు అగ్నిమాపక శాఖ కసరత్తు చేస్తోంది. ప్రస్తుతం ఉమ్మడి జిల్లాలో 11 అగ్నిమాపక కేంద్రాల ద్వారా సేవలు అందిస్తున్నారు. ఎక్కువ కేంద్రాలు లేకపోవడంతో దూర ప్రాంతంలో అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు సకాలంలో చేరుకుని ఆర్పివేయలేని పరిస్థితి తలెత్తుతోంది. ఆస్తి, ప్రాణనష్టం వాటిల్లుతోంది. ఈ సమస్యను అధిగమించడానికి ఉమ్మడి జిల్లాలో మరో 15 కొత్త కేంద్రాలను మంజూరు చేయాలని అధికారులు ప్రతిపాదనలు పంపించారు. ఇప్పటికే మక్తల్, అలంపూర్ ప్రాంతాలకు అగ్నిమాపక కేంద్రాలను ప్రభుత్వం మంజూరు చేసింది. అలంపూర్ కేంద్రానికి స్థలం మంజూరు కాగా, మక్తల్‌లో స్థలం అన్వేషిస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో ప్రస్తుతం మహబూబ్‌నగర్, జడ్చర్ల, నారాయణపేట, గద్వాల, వనపర్తి, కొత్తకోట, ఆత్మకూర్, నాగర్‌కర్నూల్, కొల్లాపూర్, అచ్చంపేట, కల్వకుర్తి తదితర ప్రాంతాల్లో అగ్నిమాపక కేంద్రాలు ఉన్నాయి. అమ్రాబాద్ వద్ద అవుట్ పోస్టు మాత్రమే ఉంది. కొత్తగా మహబూబ్‌నగర్ జిల్లాలో మహబూబ్‌నగర్ న్యూటౌన్, భూత్పూర్, దేవరకద్ర, పోలేపల్లి పారిశ్రామికవాడ, నారాయణపేట జిల్లాలో కోస్గి, జోగులాంబ గద్వాల జిల్లాలో రాజోలి, అయిజ, ఎర్రవల్లి, ధరూర్, వనపర్తి జిల్లాలో చిన్నంబావి, పాన్‌గల్, నాగర్‌కర్నూల్ జిల్లాలో తెల్కపల్లి, తాడూరు, ఈగలపెంట, బిజినేపల్లి తదితర ప్రాంతాల్లో కొత్తగా అగ్నిమాపక కేంద్రాలను ఏర్పాటు



చేయాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు వెళ్లాయి. అగ్నిప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పించడానికి సరైన శిక్షణ కేంద్రాలు లేవు. కనీసం జిల్లాకు ఒకటైన శిక్షణ కేంద్రం ఉండాలి.

కానీ ఎక్కడా కేంద్రాలు లేవు. ఇళ్లు, దుకాణాలు, ఇతర ప్రాంతాల్లో అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు మంటలను ఎలా ఆర్పివేయాలో ప్రజలకు తెలియదు. వంట సోడా ఉపయోగించొచ్చన్న అవగాహన లేదు. ఈ నేపథ్యంలో మహబూబ్‌నగర్‌లో రెండు ఎకరాల స్థలంలో శిక్షణ కేంద్రం నిర్మించాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించారు. మిగతా జిల్లాల్లో ప్రతిపాదనలను పంపలేదు.

# విద్యార్థులు పట్టుదల కృషితో జీవితంలో రాణించాలి

**- బిఎన్ రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బిలకంటి శేఖర్ రెడ్డి**

**-పదవ తరగతి ఫలితాలలో 10/10 సాధించిన విద్యార్థికి 25000 రూపాయల బహుమానం అంధజేత**



యాచారం, ఆగస్టు 15(తీన్మార్ న్యూస్): విద్యార్థులు పట్టుదల కృషితో జీవితంలో రాణించాలని బిఎన్ రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బిలకంటి శేఖర్ రెడ్డి అన్నారు. యాచారం మండలం నందివనపర్తి గ్రామంలో 77వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా నందివనపర్తి ఉన్నత పాఠశాల లో బిఎన్. రెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో 10/10సాధించిన ముచర్ల సాయికిరణ్ కి 25,000 రూపాయలు బహుమనాన్ని ట్రస్ట్ చెర్మన్ బిలకంటి శేఖర్ రెడ్డి అందజేసారు. ఈ సందర్భంగా శేఖర్ రెడ్డి మాట్లాడుతు విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ముఖ్యంగా పదవ తరగతి విద్యార్థులకు జీవితంలో కీలకమైనదని సమయాన్ని సద్వినియోగం చేసుకుని ఆందోళనకు గురికాకుండా ప్రణాళికయుతంగా చదవాలన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా విద్యార్థులకు చదువు చెబుతు, పది లో వంద శాతం ఉత్తీర్ణతకు ఉపాధ్యాయులు కృషి చెయ్యడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. ఈ యొక్క కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ కంబాలపల్లి ఉదయ శ్రీ, రవీందర్ రెడ్డి, స్కూల్ హెచ్‌ఎం కిషన్ నాయక్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, వార్డ్ సభ్యులు, యువజన సంఘాల నాయకులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# కాలనిలలో మౌలిక వసతులు మరింత మెరుగుపరుస్తాం

**-ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి**

**-కేటీఆర్ సహకారంతో మున్సిపాలిటీల అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్ లో 150 మంది చేరికలు**



ఇబ్రహీంపట్నం, ఆగస్టు 15(తీన్మార్ న్యూస్): రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం, తుర్కయంజాల్ మున్సిపాలిటీ ఇంజాపూర్ లోని పలు కాలనీలకు చెందిన 150 మంది వివిధ పార్టీల నాయకులు భారత రాష్ట్ర సమితి పార్టీలో పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి సమక్షంలో చేరారు. ఈ మేరకు ఎమ్మెల్యే వారిని కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మంచి రెడ్డి కిషన్ రెడ్డి మాట్లాడుతూ మున్సిపాలిటీలలో కాలనీల మౌలిక వసతులు అంచలంచలుగా మెరుగుపరుస్తున్నామని, ఈ మధ్య కాలంలోనే మున్సిపాలిటీకి మంత్రి కేటీఆర్ 15కోట్లు మంజూరు చేశారని అన్నారు. ఈ శరవేగమైన అభివృద్ధిని చూసి పార్టీలో చేరుతున్నారని, బీఆర్ఎస్ తోనే ప్రజలున్నారని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

# ఏబివిపి అధ్వర్యంలో శ్రీ చైతన్య ఐఐటి కళాశాల ముందు ధర్నా




ఇబ్రహీంపట్నం, ఆగస్టు 15(తీన్మార్ న్యూస్): రంగారెడ్డి జిల్లా ఆదిబట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న బోంగులురు శ్రీ చైతన్య కళాశాల లో జరిగిన గౌతమ్ ఆత్మహత్య చేసుకోవడానికి కారణాలు తెలపాలని విద్యార్థికి న్యాయం చేయాలని ఎబివిపి ఆద్వర్యం లో ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా ఎబివిపి స్టేట్ వర్కింగ్ కమిటీ సభ్యులు కందాడి శ్రీరామ్ మాట్లాడుతూ బొంగులురు చైతన్య ఐఐటి కలశాల లో యాజమాన్యం ఒత్తిడి కారణంగానే గౌతమ్ అనే విద్యార్థి తరగతి గదిలో ఉరి వేసుకుని చనిపోయాడని అంటున్నారు. ఇది ముమ్మాటికీ కలశాల చేసిన అత్య కార్పోరేట్ కళాశాలకు అడ్డు అదుపు లేకుండా పోయిందని, రాష్ట్రంలో వరుసగా విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరం అని, తక్షణమే ప్రభుత్వం కళ్లు తెరిచి బాధిత విద్యార్థికి న్యాయం చేయాలని, కలశాల గుర్తింపును రద్దు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ మల్లకెడి సాయి చరణ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివ కృష్ణ, సందీప్, జగదీష్, పవన్, మనికుమర్, మించ సందీప్, అనెగౌని సాయి కిరణ్, మహేందర్, ప్రశాంత్, శివ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం రైతాంగానికి ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**- సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో స్వతంత్ర దినోత్సవ జండా ఆవిష్కరణ**

**- సంయుక్త కిసాన్ మోర్చా రాష్ట్ర కన్వీనర్ జక్కుల వెంకటయ్య**

పెద్బేరు, ఆగస్టు 15(తీన్మార్ న్యూస్): పెబ్బేరు మండలం శాఖపురం వై గ్రామంలో రైతు వేదిక భవనములో రైతులతో 77వ స్వతంత్ర దినోత్సవ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కిసాన్ మోర్చా రాష్ట్ర కన్వీనర్ జక్కుల వెంకటయ్య మాట్లాడుతూ కరోనా సందర్భంగా రైతులకు వ్యతరేకమైన మూడు వ్యవసాయ నల్ల చట్టాలను తీసుకు వచ్చారు. ఈ క్రమంలో దేశ రైతాంగం ఐక్యమై సంవత్సరం పాటు ఢిల్లీ సరిహద్దులో ఉద్యమించి ఈ మూడు నల్ల చట్టాలను రద్దు చేయించుకున్నారు. ఈ క్రమంలో ప్రధాని నరేంద్ర మోడీ రద్దు చేస్తూ మరో ఏడు డిమాండ్లను పరిష్కారం చేయాలని సయుక్త కిసాన్ మోర్చా డిమాండ్ చేయగ కేంద్ర ప్రభుత్వం రాతపూర్వకంగా ఈ హామీలను అమలు చేస్తామని చెప్పింది. ప్రధానంగా కనీస మద్దతు ధరలు చట్టం చేయాలని, రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని వీటితోపాటు ఐదు డిమాండ్లను నేటికి మూడు సంవత్సరాలు అవుతున్న ఈ డిమాండ్లు పరిష్కారం చేయలేదు. డిమాండ్ల పరిష్కారానికి భవిష్యత్ కార్యాచరణ సంయుక్త కిసాన్ మోర్చా ప్రకటించింది. ఆగస్టు నుండి నవంబర్ వరకు ఉద్యమ కార్యచరణ ప్రకటనలో భాగంగా ఈరోజు 77వ స్వతంత్ర దినోత్సవం రైతాంగం




ఆధ్వర్యంలో జరుపుకోవాలి. మరియు రాజ్యాంగాన్ని పటిష్టంగా అమలు చేయాలని పిలుపునిచ్చింది. ఇందులో భాగంగా మండలంలోని రైతు వేదిక దగ్గర రైతాంగం ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. కేంద్రం రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రవికుమార్, వెంకటయ్య, కృష్ణ, ఆంజనేయులు, రామకృష్ణ తదితర రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా సూర్య ప్రభంజనం ఎడిటర్ ఎటేల్లి శ్రీనివాస జన్మదిన వేడుకలు

**- జన్మదిన వేడుకకు హాజరై ఆశీర్వదించిన నకిరేకల్ మాజీ శాసనసభ్యులు ఉద్దీపన ఫౌండేషన్ చైర్మన్ వేముల వీరేశం**

రామన్నపేట, ఆగస్టు 15(తీన్మార్ న్యూస్): రామన్నపేట పట్టణంలోని సూర్య ప్రభంజనం ఎడిటర్, ఉత్తమ జర్నలిస్టు అవార్డు గ్రహీత ఎటేల్లి శ్రీనివాస్ నివాసంలో జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శాలువాలతో నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోదాసు పృద్విరాజ్, జేల్లా వెంకటేష్, ఎంపీటీసీ రెహన్, అక్రమ్, రచ్చ రమేష్, కోట సుధాకర్, మోటే రమేష్,



కొమ్ము శేఖర్, వైద్యం సాయి, నోముల ప్రవీణ్, సర్వే సతీశ్, రాపోలు ఉపేందర్, రేఖ మహేష్, కేషవాదాసు ఉదయ్, కేషవాదాసు సునీల్, సర్వే రమేష్, నోముల విష్ణు, గోదాసు శ్రీను, చింతల కృష్ణ, జవ్వాజి శ్రీకాంత్, మోటే బక్కులు, తెల్ల శేఖర్, పల్లపు రవి, బుల్లెట్, వీరామల్లు, చారి తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక నీరు అందేనా?

వనపర్తి :వేసవిలో జిల్లాకు మంచినీటి సమస్య ఎదురవకుండా రూ.300 కోట్లతో చేపట్టిన ప్రత్యేక తాగునీటి పథకం పనులు ఇంకా పూర్తికాలేదు. నిర్దేశించిన రీతిలో అన్నింటినీ పూర్తిచేసి వేసవిలో శుద్ధిచేసిన నీటిని ఇంటింటికీ సరఫరా చేయాలని మంత్రి నిరంజన్‌రెడ్డి ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. ఈనెల 8న జిల్లా కలెక్టరు తేజస్ నందలాల్ పవార్ ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో కలిసి గోపాల్‌పేటలో జరుగుతున్న పథకం పనులను పరిశీలించి, నెల రోజుల్లోగా అన్ని పనులూ పూర్తిచేయాలని గట్టిగా చెప్పారు. దీంతో జిల్లాలోని సుమారు 400 ఆవాసాలకు మంచినీటిని సరఫరా చేయడానికి అధికారులు కసరత్తు చేస్తున్నారు. అయితే నెల రోజుల్లోగా పనులు పూర్తవుతాయా లేదా అన్నదే సమస్య. అక్కడక్కడా మిగిలిపోయిన పైపులైను పనులను ఇంకా పూర్తిచేయడానికి, నీటిశుద్ధి ప్లాంట్లలో నిర్మాణాలు పూర్తికావడానికి ఇంకా సమయం పట్టే అవకాశం కన్పిస్తోంది. వనపర్తి జిల్లా కేంద్రంతో పాటు గోపాల్‌పేట, పెద్దమందడి, ఖిల్లాగణపురం, ఆత్మకూరు, అమరచింత, రేవల్లి, కొత్తకోట, మదనాపురం తదితర మండలాలకు రామన్‌పాడు జలాశయం నుంచి మంచినీటిని సరఫరా చేస్తున్నారు. రామన్‌పాడు, కానాయపల్లిల్లో ఉన్న ప్లాంట్లలో నీటిని శుద్ధిచేసి, అక్కడి నుంచి గ్రామాలకు సరఫరా చేస్తున్నారు. అయితే వేసవి కాలంలో జూరాల ప్రాజెక్టులో నీటిమట్టం తగ్గిపోవడం వలన తాగునీటి పథకాలకు నీటి సరఫరా సాధ్యంకావడం లేదు. వేసవిలో ఈ గండం నుంచి గట్టెక్కేందుకు వనపర్తి జిల్లాకు మరో తాగునీటి పథకం అవసరమని భావించిన మంత్రి నిరంజన్‌రెడ్డి ముఖ్యమంత్రితో మాట్లాడి, రూ.300 కోట్ల వ్యయమయ్యే



ఈ పథకాన్ని తీసుకొచ్చారు. 2020 అక్టోబరు 12న మంత్రి నిరంజన్‌రెడ్డి పెద్దమందడి మండలం బుగ్గపల్లితండా, గోపాల్‌పేటలో నీటిశుద్ధి ప్లాంట్ల నిర్మాణాలకు శంకుస్థాపనలు చేశారు. ఈ ప్రత్యేక పథకం ద్వారానే జిల్లాలోని అన్ని ప్రాంతాలకు మంచినీటిని సరఫరా చేయడానికి అధికార యంత్రాంగం చర్యలు చేపట్టింది. కొత్తగా చేపట్టిన ఈ పథకానికి శ్రీశైలం ప్రాజెక్టు వెనుక జలాలను ఎల్లూరు జలాశయం నుంచి తీసుకోవాలని నిర్ణయించారు. ఇప్పటికే ఎల్లూరు జలాశయం నుంచి నీటిని 'మిషన్ భగీరథ' పథకం కోసం రేవల్లి మండలం నాగపూరు వరకు తీసుకొచ్చారు. ప్రత్యేక పథకానికి నాగపూరు నుంచి నీటిని తరలించడానికి ప్రత్యేక పైపులైను నిర్మాణం జరుగుతోంది. నాగపూరులో శుద్ధిచేసిన నీటిని నాగర్‌కర్నూల్, అచ్చంపేట, కల్వకుర్తి ప్రాంతాలకు తరలిస్తున్నారు. ముడి జలాన్ని జడ్చర్ల, మహబూబ్‌నగర్‌లకు తరలిస్తున్నారు.

# అప్రమత్తంగా లేకుంటే ఆయువు తీరినట్లే..!

## నూర్పిడి యంత్రంపై అవగాహన లేక మృత్యుఒడిలోకి

నిర్మల్:జిల్లాలో శనగ పంట కోతలు మొదలయ్యాయి. ఆ పంట నూర్పిడి చేసే సమయంలో అక్కడ పనిచేస్తున్న కూలీలు అప్రమత్తంగా లేకుంటే ఏదో ఒక వైపు నుంచి యంత్రంలో పడి ప్రాణాలు కోల్పోవాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. జిల్లాలో మూడు రోజుల వ్యవధిలో శనగ నూర్పిడి చేసేటప్పుడు యంత్రం వద్ద నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఇద్దరు యువకులు మృతి చెందిన సంఘటన కలచి వేస్తోంది. ఉపాధినిచ్చే యంత్రాలు ఊపిరి తీస్తున్నాయి.. మధ్యప్రదేశ్‌లోని శివపూరి జిల్లా కథోరా, మంగోరా పరిసర ప్రాంతాలతోపాటు రాజస్థాన్ నుంచి శనగ సీజన్‌లో నూర్పిడి యంత్రాలతో ఉపాధి నిమిత్తం ఇక్కడికి వస్తుంటారు. కొంత మందికి సొంత యంత్రాలు ఉండగా, మరికొందరు లీజుకు తీసుకుని ఉపాధి పొందుతున్నారు. కూలీలను వెంట తెచ్చుకుని ఉపాధి కల్పిస్తున్నారు. ఈ క్రమంలో ఉపాధికి వచ్చిన వలస కూలీలకు నూర్పిడి యంత్రాలపై అవగాహన లేకపోవడం ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. కొందరు కూలీలు మద్యం మత్తులో ఉండి పనిచేసేటప్పుడు ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శనగ నూర్పిడి చేసే సమయంలో సరైన జాగ్రత్తలు పాటించకపోవడంతో శుక్రవారం ముథోల్ మండలం విటోలి గ్రామ శివారులో పంట చేనులో శనగ పంట నూర్పిడి చేస్తుండగా యంత్రంలో పడి 22 ఏళ్ల మనీష్, ఆదివారం రాత్రి తానూరు మండలం కార్బల గ్రామ సమీపంలో అదే మాదిరిగా 26 సంవత్సరాల దినేశ్



అనే యువకుడు మృతి చెందినట్లు తెలుస్తోంది. ఉపాధినిచ్చే యంత్రాలు ఊపిరి తీస్తుండటంతో వలస కూలీల్లో ఆందోళన నెలకొంది. శనగ పంట నూర్పిడి చేసే సమయంలో యంత్రం వద్ద కూలీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తున్నామని భైంసా మండల వ్యవసాయ అధికారి రాంచందర్‌నాయక్ అన్నారు. నూర్పిడి యంత్రం ఆపరేటర్ మినహా ఇతర కూలీలు దగ్గర ఉండరాదు. యంత్రం వద్ద ఉన్న వారు మెడలో రుమాలు, తువాలు వంటి వస్త్రాలు వేసుకోవద్దు. పంట నూర్పిడి చేసే సమయంలో గాలి ఎక్కువగా ఉండటంతో కూలీలు వదులు దస్తులు వేసుకోవద్దు. నూర్పిడి చేసే సమయంలో పంట కాడు అవసరం మేరకు వేస్తూ ఉండాలి. యంత్రం ఆగిన సమయంలో చేతితో కాకుండా కర్ర వినియోగించి కాడును లోనికి పంపించాలి. మద్యం, మత్తు వంటి వాటికి దూరంగా ఉండాలి. యంత్రం వద్ద అతి జాగ్రతంగా ఉంటూ పనులు చేస్తే ఎలాంటి ఇబ్బందులు ఉండవు.

# తల్లీబిడ్డలకు వరం.. జననీ నిరీక్షణ కేంద్రాలు..



ఆదిలాబాద్, : ఉమ్మడి జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాల్లో మారుమూల ఆదివాసీ గూడేలు, తండాల్లో నివసించే ప్రజలు రవా ణా పరంగా ఇబ్బందులు పడుతున్నారు. వానకాలం లో వాగులు, వంకలు పొంగడంతో రాకపోకలకు అం తరాయం కలుగుతుంది. దీంతో గర్భిణులకు ప్రసవ సమయం వచ్చినప్పుడు ఆస్పత్రులకు చేరుకోలేక తల్లీబిడ్డలు మరణించిన ఘటనలు ఉన్నాయి. ఈ సమస్య పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఉమ్మడి జిల్లాలో నాలుగు చోట్ల ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్, కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్, ఆసిఫాబాద్ ఆస్పత్రుల్లో జననీ నిరీక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసింది. వీటిలో గర్భిణుల కోసం ప్రత్యేక బెడ్‌లను అందుబాటులోకి తీసుకొచ్చింది. గర్భిణులను ప్రసవ సమయం కంటే పది రోజులు ముందుగానే వైద్య సిబ్బంది 102 వాహనాల్లో ఈ కేంద్రాలకు తరలిస్తారు. వైద్యులు గర్భిణుల ఆరోగ్యాన్ని పర్యవేక్షించడంతోపాటు వారికి పౌష్టికాహారం అందజేస్తారు. ప్రసవం అనంతరం వారికి కేసీఆర్ కిట్, తల్లీబిడ్డలకు అవసరమైన మందులు అందజేసి వాహనాల్లో ఇంటివద్ద దించుతారు. మూడేళ్ల కిందట ఏర్పాటు చేసిన ఈ కేంద్రాలు మంచి ఫలితాలను ఇవ్వడంతో మరికొన్ని బర్త్ వెయిటింగ్ రూంలు ఏర్పాటు చేయాలని అధికారులు నిర్ణయించారు. మరో 11 పీహెచ్‌సీల్లో బర్త్ వెయింటింగ్ రూంల ఏర్పాటుకు అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఆదిలాబాద్ జిల్లాలోని నార్నూర్, గుడిహత్నూర్, ఇచ్చోడ, ఝరి, గాదిగూడ, భీంపూర్.. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని వాకిండి, రోంపెల్లి, గిన్నేధరి, కౌటాల, బెజ్జూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో బర్త్ వెయింటింగ్ రూంలు ఏర్పాటు చేయనున్నారు. జననీ నిరీక్షణ కేంద్రాల సంఖ్య 15కు చేరనుండడంతో గర్భిణులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పోతాయి.

# మొరం క్వారీలుగా మారుతున్న దళిత రైతుల భూములు

ఆదిలాబాద్ : భూమిలేని నిరుపేద దళిత కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అందించిన దళితబస్తీ భూములను అభివృద్ధి పనుల పేరిట అడ్డగోలుగా తవ్వేస్తున్నారు. సామాజిక దృక్పథంతో ప్రభుత్వం అమలు చేస్తున్న దళితబస్తీ పథకం ఆదిలోనే అబాసుపాలవుతోంది. వ్యవసాయ ఆధారిత దళిత కుటుంబాలకు మూడు ఎకరాల చొప్పున సాగుభూమిని అందించి వారిని ఆర్థికంగా ఆదుకోవాలన్న ప్రభుత్వ లక్ష్యం పూర్తిగా నీరుగారిపోతోంది. భీంపూర్ మండలంలో చేపడుతున్న పిప్పల్‌కోటి రిజర్వాయర్ పనులకు సమీపంలో ఉన్న దళితబస్తీ భూముల నుంచే యథేచ్ఛగా మొరం మట్టిని తరలిస్తున్నారు. అజిల్లాలో 2014 నుంచి 2022 వరకు 1883 దళిత కుటుంబాల కు రూ.208 కోట్ల 27లక్షల నిధులతో 4718.34 ఎకరాల వ్యవసాయ సాగు భూమిని ప్రభుత్వం అందించింది. ఈ భూముల్లో పంటలను సాగు చేసుకునేందుకు రైతులకు పెట్టుబడి సహాయం కింద రూ.8కోట్ల లక్షా 18వేలు ఉచితంగా అందించింది. దళిత బస్తీ పథకం అమలులో జిల్లా రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉందని అధికారులు గొప్పలు చెప్పుకుంటున్నా.. క్షేత్రస్థాయిలో మాత్రం దానికి భిన్నమైన పరిస్థితులే కనిపిస్తున్నాయి.



ఉన్నతాధికారుల పర్యవేక్షణ కొరవడి రైతుల్లో అవగాహన కరువవుతోంది. ఎంతో సారవంతమైన నల్లరేగడి భూములను మొరం క్వారీలుగా మారుస్తూ బొందల గడ్డలుగా ఆసరాగా చేసుకుంటున్న బఢా కాంట్రాక్టర్లు మధ్యవర్తుల ద్వారా దళితబస్తీ భూములకు భేరం పెడుతూ లీజు ఒప్పందం చేసుకుంటున్నారు.

# నిమ్మగ్రాసం పెంపకమే లక్ష్యం

నారాయణపేట: వరికి ప్రత్యామ్నాయ పంటల సాగు చేపట్టాలని ప్రభుత్వం సంబంధిత శాఖకు సూచించింది. అందులో భాగంగా పంటల సాగులో ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటలతోపాటు సుగంధ ద్రవ్యాల పంటల సాగుపై ప్రత్యేక దృష్టి సారించింది. జిల్లా వ్యవసాయశాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో రైతన్నలు జిల్లాలో లాభాదాయకమైన నిమ్మగ్రాసం పంటసాగు చేపట్టేందుకు కృషి చేస్తున్నారు. ప్రత్యామ్నాయ పంటగా నిమ్మగ్రాసం సాగు చేపట్టి ఆర్థికాభివృద్ధి సాధించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. నిమ్మగ్రాసం సాగుకు క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు. పంట సాగుకు అర్జీలు పెట్టుకున్న రైతన్నలు తీరా ఆశించిన స్థాయిలో సాగుకు ముందుకు రావడం లేదు. దీంతో జిల్లా రైతులు ప్రత్యామ్నాయ పంటను అంతంతగానే సాగు చేస్తున్నారు. పంటసాగు, ఆదాయంపై విస్తృతమైన అవగాహన కల్పించడం ద్వారా రైతుల్లో చైతన్యం తీసుకు వచ్చేందుకు కృషి చేస్తున్నారు. జిల్లాలో 11 మండలాలు, 280 గ్రామ పంచాయతీలతో పాటు 74 ఆవాసా గ్రామాలున్నాయి. జిల్లా వ్యాప్తంగా మొత్తం 4.56 లక్షల ఎకరాలు ఉండగా సాగు విస్తీర్ణం 4.40 లక్షలుగా లక్షన్నర మంది రైతన్నలు ఉన్నారు. గతంలో పంట సాగుకు నీటి వనరుల్లేక వర్షాధార పంటలపై ఆధారపడేవారు. దీంతో కంది, పెసర, జొన్న తదితర పంటలను రైతన్నలు ఎక్కువగా సాగు చేసేవారు. రాను రాను సాగునీటి వనరులు మెరుగవుతుండటానికి తోడు రాష్ట్ర ప్రభుత్వం రైతన్నలకు పెట్టుబడి సాయం అందిస్తుండటంతో సాగుకు యోగ్యంగా లేని భూములను చదును చేసి పంటలసాగు చేపడుతున్నారు. దీంతో సాగు విస్తీర్ణం బాగా పెరుగుతూ వస్తోంది. ప్రభుత్వం సాగులో యంత్ర పరికరాల వినియోగాన్ని ప్రోత్సహిస్తుండంవల్ల జిల్లాలో వరి సాగు విస్తీర్ణం పెరగడంతో నాలుగేళుగా వరి పంట అమ్ముకునేందుకు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ నేపథ్యంలో వరిసాగు బదులుగా ప్రత్యామ్నాయ పంటల సాగుకృషి చేయాలని ప్రభుత్వం సూచించింది. జిల్లా ఉన్నతాధికారులు జిల్లాలో



నిమ్మగ్రాసం సాగుకు కృషి చేస్తున్నారు. ప్రణాళిక ఘనం.. సాగు అత్యల్పం : జిల్లాలో వెయ్యి ఎకరాల్లో వరికి ప్రత్యామ్నాయంగా నిమ్మగ్రాసం సాగు చేపట్టాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ మేరకు టెండ్రిల్స్ హెర్బల్ సంస్థ సహకారంతో వ్యవసాయ, గ్రామీణాభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో రైతులకు పంట సాగుపై అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకున్నారు. ఏడాది కిందట నిమ్మగ్రాసం సాగుకు 77 మంది రైతులు 112 ఎకరాల్లో సాగు చేసుకునేందుకు అర్జీలు పెట్టుకున్నారు. రైతులు చాలా మంది ఎందుకో పంటసాగుకు మాత్రం ముందుకు రాలేకపోయారు. ప్రస్తుతం మరికల్‌లో మూడు ఎకరాలు, ఇబ్రహీంపట్నంలో 5 ఎకరాలు, వెంకటాపూర్ రెండున్నర ఎకరాలు, మాద్వారం ఎకరంన్నర, కన్మనూరులో నాలుగు ఎకరాలు, పస్పుల గ్రామంలో రెండు ఎకరాలు కలిపి కేవలం 16 ఎకరాలు మాత్రమే సాగు చేపట్టారు. ఇటీవల మరికల్ మండలం పల్లెగడ్డలో రూ.10లక్షలతో నిమ్మగ్రాసం యూనిట్ నెలకొల్పేందుకు అధికారులు పనులు ముమ్మరంగా చేపడుతున్నారు. యూనిట్ పనులు పూర్తయితే రైతుల సంఖ్య పెరగడంతోపాటు సాగు ఎకరాలు కూడా గణనీయంగా పెరిగే అవకాశం ఉందని సంబంధిత అధికారులు పేర్కొంటున్నారు.

# ఇరుకు గదులు.. పంకాలు కరవు

గద్వాల:రాజోలి మండలంలో 37 కేంద్రాలుంటే నాలుగింటికి మాత్రమే సొంత భవనాలున్నాయి. 22 ఇరుకైన, గాలి వెలుతురు సక్రమంగా రాని అద్దె భవనాలు, రేకుల గుడిసెల్లో నిర్వహణ సాగుతోంది. ప్రతి మండలంలోనూ ఇలాంటి పరిస్థితులే ఉన్నాయి. దీంతో ఉక్కపోతతో చిన్నారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం 9 గంటలకు వచ్చిన చిన్నారులు 4 గంటలకు ఇంటికి వెళ్లాల్సి ఉంటుంది. భవనాలు ఇరుగ్గా ఉండటం, సొంత భవనాలున్నా పంకాలు(ఫ్యాన్లు) లేకపోవడంతో భోజనం చేసే సమయం, నిద్రించే సమయంలో గాలి రాక అల్లాడుతున్నారు. జిల్లాలో 60 శాతం అంగన్వాడీ కేంద్రాలకు సొంత భవనాలు లేక ఇరుకైన అద్దె గృహాల్లో నిర్వహిస్తున్నారు. 120 కేంద్రాలకు సొంత భవనాలున్నా 80కిపైగా కేంద్రాలకు విద్యుత్తు సౌకర్యం లేదు. ప్రస్తుతం జిల్లాలో ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతుండటంతో ఉక్కపోత ఎక్కువైంది. ఫలితంగా కేంద్రాలకు వచ్చే చిన్నారులు, గర్భిణులు, బాలింతలు ఇబ్బంది పడుతున్నారు. రానున్న రోజుల్లో ఉష్ణోగ్రత 42 డిగ్రీల సెల్సియస్‌కుపైగా పెరిగే అవకాశం ఉండటంతో అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని చిన్నారుల తల్లిదండ్రులు కోరుతున్నారు. జిల్లాలో మూడు ప్రాజెక్టుల పరిధిలో అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ సాగుతోంది. చిన్నారులకు పోషకాహారం అందించడంతోపాటు విద్యాబుద్ధులు నేర్పిస్తున్నారు. ఆరోగ్యలక్ష్మీ పథకం పేరుతో గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందజేస్తున్నారు. ఇంత వరకు బాగానే ఉన్నా కేంద్రాలకు సరైన భవనాలు లేకపోవడం సమస్యగా మారింది.



ఏటా పిల్లలు ఉక్కపోతతో ఇబ్బందులు పడుతున్నా మాతా, శిశు సంక్షేమ శాఖ అధికారులు చర్యలు చేపట్టడం లేదు. కేవలం ఒంటిపూట నిర్వహించేందుకు ఉత్తర్వులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారనే విమర్శ ఉంది. సొంత భవనాలున్న వాటికి విద్యుత్తు కనెక్షన్లు ఇచ్చినా దాతల సహకారంతో ఫ్యాన్లు వేయించుకుంటామని కొందరు అంగన్వాడీ టీచర్లు చెబుతున్నారు. ఫ్యాన్లు లేకపోవడంతో మధ్యాహ్న భోజనం వేడిగా ఇస్తుండటంతో ఉక్కపోతతో తినలేకపోతున్నారు. అద్దె భవనాలు కావడంతో తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది. రానున్న రోజుల్లో ఈ సమస్య మరింత తీవ్రమై కేంద్రాలకు వచ్చే చిన్నారుల సంఖ్య తగ్గే అవకాశం ఉంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు చర్యలు చేపట్టాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

# ఆగని నిర్మాణాలు.. అక్రమ వసూళ్లు..

మంచిర్యాల:నస్పూర్ పురపాలికలోని 42 సర్వే నంబరులోని ప్రభుత్వ భూమిలో అనధికారిక నిర్మాణాలు కొనసాగుతున్నాయి. ఇప్పటికే పదుల సంఖ్యలో నిర్మాణాలు పూర్తయ్యాయి. పట్టా భూమి పేరుతో ప్రభుత్వ భూమిని రిజిస్టర్ చేసుకుని, 42 సర్వే నంబరులో నిర్మాణాలు చేపడుతున్నారు. కొందరు ఇది ప్రభుత్వ భూమి అని తెలియక కొనుగోలు చేసి మోసపోతున్నారు. కొన్నతర్వాత తలెత్తే ఇబ్బందులు అధిగమించడానికి పెద్దమొత్తంలో అధికారులకు, దళారులకు ముడుపులు చెల్లించాల్సి వస్తోంది. టీఎన్జీఓలకు కేటాయించిన దాదాపు 30 ఎకరాల భూమిపై 2010 నుంచి వివాదం కొనసాగుతోంది. ఇప్పట్లో టీఎన్జీఓ సొసైటీ కింద భూమి పొందిన లబ్ధిదారుల్లో సగం మంది పేర్లు గల్లంతైనట్లు సమాచారం. టీఎన్జీఓలు కానివారు అనేక మంది ఈ ప్రాంతంలో ప్లాట్లు సొంతం చేసుకోగా, మరికొంత మంది ఇప్పటికే నిర్మాణాలు పూర్తి చేసుకున్నారు. జిల్లా పాలనాధికారి కార్యాలయం 42 సర్వే నంబరులోనే ఉండటంతోపాటు, టీఎన్జీఓలకు కేటాయించిన స్థలం కూడా ఇక్కడే ఉండటంతో ఈ ప్రాంతానికి డిమాండ్ ఏర్పడింది. అసైన్డ్ భూములకు రెక్కలు వచ్చాయి. గతంలో తంగేడు చెట్లతో బీడుబారిన భూమి ఒక్కసారిగా చదునైన ప్రాంతంగా మారింది. గతంలో రైతులకు ప్రభుత్వం కేటాయించిన అసైన్డు భూమిని పట్టించుకోనివారు ఇప్పుడు అది తమదని, ఎప్పటి నుంచో తమ ఆధీనంలో ఉందని ముందుకొస్తున్నారు. మీ భూములు ఇక్కడ లేవని కొందరు, మీ వారసులు నిబంధనలకు విరుద్ధంగా ఎప్పుడో అమ్ముకున్నారని మరి కొందరు వాదిస్తున్నారు. నస్పూర్ పురపాలిక ఆవిర్భవించడానికి కొన్ని నెలల ముందు గ్రామ పంచాయతీ పేరిట పెద్ద మొత్తంలో గృహ నిర్మాణాలకు 42 సర్వే నంబరులో అనుమతులు ఇచ్చారు. వాటిని అడ్డుపెట్టుకుని అప్పట్లోనే నిర్మాణాలు కొందరు చేపట్టగా, మరికొందరు ఇప్పుడిప్పుడే పాత అనుమతుల పేరిట ముందుకొస్తున్నారు. ఈ ప్రాంతంలో నిర్మాణం చేపట్టడానికి అనధికారికంగా నిరభ్యంతర పత్రం ఉద్యోగ సంఘం నాయకులు ఇస్తున్నట్లు సమాచారం. దీనికి రూ. లక్ష చొప్పున వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వినవస్తున్నాయి. నిర్మాణానికి ఎవరూ అడ్డురాకుండా ఇక్కడ సామ్రాజ్యాధిపతిగా వ్యవహరించే వ్యక్తికి రూ. రెండు నుంచి రూ. రెండున్నర లక్షల చొప్పున కప్పం చెల్లిస్తున్నారు. గృహ నిర్మాణం సదరు వ్యక్తికే అప్పగించాలని ఉద్యోగ సంఘం నేతలు బాహాటంగా సమావేశాలు నిర్వహించి చెప్పడం విశేషం. లేదంటే నిర్మాణాలు జరుగవని, అధికారులు అడ్డుకుంటారని ముందుగానే వారు హెచ్చరించడం విశేషం. భవన నిర్మాణానికి చదరపు అడుగుకు ఆయన నిర్ణయించిందే రేటు.. మామూళ్లకు అలవాటు పడిన అధికార యంత్రాంగం ఈ వ్యవహారాన్ని చూసీ చూడనట్లు వ్యవహరిస్తోందనే ఆరోపణలున్నాయి. ఇటీవల 42 సర్వే నంబరులో ఏకంగా 12 బోర్లు వేయడాన్ని గమనించిన స్థానికులు కొందరు తమ భూములను



అక్రమించారని ఆరోపిస్తూ ఆందోళనకు దిగడంతో.. ప్రత్యర్థి వర్గం అసలు ఇక్కడ వారికి భూమి లేదని, వారి వారసులు గతంలోనే నిబంధనలకు విరుద్ధంగా విక్రయించారని ప్రత్యారోపణలు చేసింది. తెరవెనుక సామ్రాజ్యాధినేత చక్రం తిప్పుతూ బోర్లు వేయడాన్ని అడ్డుకున్న వర్గాన్ని నిలువరించేందుకు మరో వర్గాన్ని ప్రోత్సహిస్తున్నారనే ఆరోపణలున్నాయి. ప్రభుత్వ భవనాలు నిర్మించడానికి జిల్లా కేంద్రంలో భూమి కొరత నెలకొన్న నేపథ్యంలో మంచిర్యాల పట్టణానికి అత్యంత అనువుగా ఉండే 42 సర్వే నంబరులోని విలువైన భూమిని ప్రభుత్వం తిరిగి స్వాధీనం చేసుకుంటే ప్రభుత్వ వైద్య కళాశాలకు, కేంద్రీయ విద్యాలయానికి, ఇతర కార్యాలయాలకు వినియోగించుకోవడానికి అవకాశముంటుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# కలగానే బహిరంగ వ్యాయామశాల

చొప్పదండి: పురపాలక సంఘం పరిధిలో బహిరంగ వ్యాయామ శాల (ఓపెన్ జిమ్) ఏర్పాటుపై నీలినీడలు కమ్ముకున్నాయి. చొప్పదండిలోని ప్రధాన చౌరస్తాలో దీని ఏర్పాటుకు అంకురార్పణ జరిగినా పనుల ప్రారంభానికి అడ్డుగోడలు తొలగడంలేదు. పట్టణంలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో నిత్యం యువకులు పలు రకాల క్రీడలతోపాటు వ్యాయామాలు చేస్తుంటారు. రూ.15 లక్షలతో రెండు ఓపెన్ జిమ్ పరికరాలు మంజూరయ్యాయి. ఇది తెలిసి యువకులు ఎంతో సంతోషపడ్డారు. కానీ పరికరాలు వచ్చి నెలలు గడుస్తున్నా ఏర్పాటులో మాత్రం ఇబ్బందులు తప్పడంలేదు.

పాఠశాల క్రీడా మైదానంలో ఓపెన్ జిమ్ ఏర్పాటుకు పనులు ప్రారంభించగా పక్కనే ఉన్న ఓ సంఘం నాయకులు మైదానంలో తమకు కొంత స్థలం వస్తుందని నిర్మాణాలు చేయకుండా అడ్డుపడ్డారు. నిర్మాణ పనులు కొంత జరగగా వాటిని ధ్వంసం చేశారు. అప్పటి నుంచి స్థానిక యువత, క్రీడాకారులు వివాదాన్ని పరిష్కరించి నిర్మాణాలు చేపట్టాలని ప్రజాప్రతినిధులు, అధికారులకు పలుమార్లు వినతిపత్రాలు అందజేశారు. అయినా ఎలాంటి ఉపయోగం లేకుండాపోయింది. జిమ్ పరికరాలు పక్కనే ఉన్న పాఠశాల గదిలో పడేయడంతో అవి కాస్తా తుప్పుపట్టే దశకు చేరుకుంటున్నాయి. నిర్మాణ పనులు చేస్తుండగా ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేసిన నేరస్థులు ఎవరనేది గుర్తించకపోవడంతో క్రీడాకారులు తీవ్ర నిరాశకు గురవుతున్నారు. క్రీడా మైదానంలో తమకు కొంత స్థలం వస్తుందని ఓ సంఘం నాయకులు పనులు జరగకుండా అడ్డుపడుతున్నారు.

## శ్రీవారి హుండీ ఆదాయం రూ. 5.41 కోట్లు..



తిరుమల: తిరుమలలోని శ్రీవారిని నిన్న 56,559 మంది భక్తులు దర్శించుకున్నారు. 28,751 మంది భక్తులు స్వామివారికి తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న వివిధ కానుకల రూపేణా శ్రీవారి హుండీకి రూ. 5.41 కోట్లు ఆదాయం వచ్చిందని టీటీడీ అధికారులు వెల్లడించారు.

కాగా తిరుమలకు వచ్చే సామాన్య భక్తుల కోసం టీటీడీ కీలక నిర్ణయం తీసుకుంది. శుక్ర,శని, ఆదివారాల్లో వీఐపీ బ్రేక్ దర్శనాలను టీటీడీ అధికారులు రద్దు చేశారు. సర్వదర్శనం భక్తులకు కేటాయించేందుకు శుక్ర, శని, ఆదివారాల్లో సిఫార్సు లేఖలపై కేటాయించే వీఐపీ దర్శనాలను రద్దు చేశారు. వీఐపీలకు కేటాయించిన సమయాన్ని సామాన్య భక్తులకు కేటాయించ నున్నట్లు టీటీడీ వివరించారు. అందుకు అనుగుణంగా అదనంగా దర్శన టోకెన్లు జారీ చేస్తామని తెలిపారు. ఇప్పటికే సర్వదర్శనం భక్తులకు రోజుకు 30వేల టోకెన్లు జారీ చేస్తుండగా తాజా నిర్ణయంతో మరో రెండు గంటల దర్శన సమయం పెరగనుంది.

# తెలంగాణలో పొంచి ఉన్న కరెంట్ కష్టాలు



హైద్రాబాద్, : చలికాలం త్వరగా వీడ్కోలు తీసుకుంది. శివరాత్రి తర్వాత శివశివా అంటూ చలికాలం వెళ్లిపోతుందంటారు. అది నిజమే. శివరాత్రి తర్వాత చలి వణుకు తగ్గిపోయింది. వేసవి తాపం ప్రారంభం అయింది. సూర్యుడి లేలేత కిరణాల్లో వేడి ప్రారంభమయింది. నగరంలో రోజురోజుకు పెరుగుతున్న విద్యుత్ వినియోగం విద్యుత్ ఇంజనీర్లు, అధికారులకు వణుకు పుట్టిస్తోంది. గతంతో పోలిస్తే భారీగా డిమాండ్ పెరిగిపోయింది. దీంతో వత్తిడి బాగా పెరిగిందని చెబుతున్నారు.

రియల్ బూం కారణంగా ప్లాట్లకు, డూప్లెక్స్ ఇళ్ల సంఖ్య భారీగా పెరిగింది. కొత్త విద్యుత్ కనెక్షన్లకు తోడు పగటి ఉష్ణోగ్రతలు రెట్టింపు అవుతుండటంతో విద్యుత్ వినియోగం కూడా అదే స్థాయిలో రికార్డు అవుతోంది. గత నెలలో రోజులలో సగటు విద్యుత్ వినియోగం 42 ఎంయూలు ఉండగా, ప్రస్తుతం50 ఎంయూలకు చేరింది. మార్చి చివరి నాటికి 60 ఎంయూలు దాటే అవకాశం ఉంది. ఒత్తిడిని తట్టుకోలేక ఇప్పటికే పలు ఫీడర్లు తరచూ ట్రిప్పవుతూ సరఫరాకు అంతరాయం ఏర్పడుతోంది.

ఈ కారణంగా అనధికారికంగా కోతలు తప్పడంలేదని విద్యుత్ శాఖ చెబుతోంది. దీంతో వినియోగదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. ఇప్పుడే ఇలా ఉంటే రాబోయే రోజుల్లో పరిస్థితి మరెలా ఉండనుందోనని వినియోగదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం గ్రేటర్ పరిధిలో 54 లక్షలకుపైగా విద్యుత్ కనెక్షన్లు ఉండగా, ప్రస్తుతం వీటిలో 44 లక్షలకుపైగా గృహ విద్యుత్ కనెక్షన్లు ఉండగా, 7 లక్షలకుపైగా వాణిజ్య కనె క్షన్లు ఉన్నాయి. 50 వేలకుపైగా పారిశ్రామిక కనెక్షన్లు ఉన్నట్టు అధికారులు లెక్కలు చెబుతున్నారు. లక్షకు పైగా వీధిదీపాల కనెక్షన్లు వున్నాయి. ప్రస్తుతం గ్రేటర్ పరిధిలో 33/11కేవీ సబ్‌స్టేషన్లు 306, డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్స్ 96882, పవర్ ట్రాన్స్‌ఫార్మర్స్ 802పైగా, 33కేవీ, 11కేవీ, ఎలీ?టలైన్స్ 52142 కిమిపైగా ఉన్నాయి. రాజేంద్రనగర్, హబ్సిగూడ, సరూర్‌నగర్, సైబర్‌సిటీ, మేడ్చల్, సికింద్రాబాద్, బంజారాహిల్స్, హైదరాబాద్ సౌత్, హైదరాబాద్ సెంట్రల్ సర్కిల్స్ కొత్తగా ఏర్పడ్డాయి. శివారు ప్రాంతాలు శరవేగంగా విస్తరిస్తుండటం, కొత్త నిర్మాణాలు, పరిశ్రమలు వెలుస్తుండటం వల్ల విద్యుత్ వినియోగం భారీగా పెరిగిందంటున్నారు. 2006లో నగరంలో 24.12 లక్షల విద్యుత్ కనెక్షన్లు ఉండేవి. అప్పట్లో ఏసీలు తక్కువే. ఇప్పుడు ఈఎంఐల పుణ్యమాని ఏసీలకు గిరాకీ ఏర్పడింది. చిన్న, మధ్యతరగతి జనం కూడా ఇంటిలో ఏసీ చల్లదనానికి అలవాటుపడిపోయారు. దీంతో కొత్త కనెక్షన్లకు తోడు పగటి ఉష్ణోగ్రతలు కూడా పెరుగుతుండటంతో వినియోగం రెట్టింపవుతోంది. గతంలో పారిశ్రామిక వినియోగం ఎక్కువగా ఉంటే... ఇప్పుడు మాత్రం గృహావసరాలకు విద్యుత్ వినియోగం పెరిగింది. జీహెచ్ఎంసీ పరిధిలో రోజుకు సగటున 48 నుంచి 49 మిలియన్ యూనిట్ల వినియోగం జరుగుతోంది. దీనిలో 45 నుంచి 50శాతం అంటే సుమారు 24 ఎంయూల విద్యుత్ పరిశ్రమలు వినియోగిస్తున్నట్లు సమాచారం. మిగిలినది గృహ, ఇతర వాణిజ్య అవసరాలకు ఖర్చవుతోంది. విద్యుత్ వినియోగానికి తగ్గట్టు విద్యుత్ ఉత్పత్తి పెరగడం లేదని అధికారులు అంటున్నారు. దీంతో శివారు ప్రాంతాల్లో విద్యుత్ కోతలు తప్పేలా లేవు.

# ఆక్రమణల్లోనే నాలాలు

హైద్రాబాద్, : నగరంలో వరద కాలువలు (నాలాలు) ఆక్రమణలతో కుంగిపోతుండటంతో ఏటా ముంపు సమస్య తలెత్తుతోంది. వీటిని విస్తరించి ముంపు సమస్యకు శాస్వత పరిష్కారం చూపాలని కిర్లోస్కర్ కమిటీ రిపోర్ట్ సూచించింది.కాని ఆ నివేధిక అమలు మాత్రం ఒక అడుగు ముందుకు రెండడుగులు వెనకకు అన్నట్లు సాగుతూ దాదాపు అటెకెక్కింది. దీన్ని కొంతమేరకైనా నివారించాలంటే వచ్చే వానాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ ఎండాకాలమే పనులు పూర్తి చేయాల్సిన అవసరం ఉంది. నియోజకవర్గంలో రోడ్ల నిర్మాణం, మరమ్మ తులు, నాలాల పూడిక పనులు, రిటైనింగ్ వాల్స్ నిర్మాణం, రోడ్ల విస్తరణ పనుల పురోగతిని పరిశీలించారు.దబీర్ పురా నాలా, గంగానగర్ నాలా, మాతాకి కిడికి నాలాలలో పూడిక పనులు, రీటైనింగ్ వాల్స్ నిర్మాణం, యూకత్‌పుర రైల్వేస్టేషన్ నాలాలను పరిశీలించారు. కాగా గ్రేటర్ పరిదిలో 390 కి.మీ పొడవున నాలాలు విస్తరించి ఉన్నాయి. వాటిలో 58 కి.మీ పొడవు మేర ఉన్న ఆక్రమణలు తొలగించి విస్తరణ పనులు చేపట్టేందుకు

రూ.28 వేల కోట్లు అవసరమని అంచనా వేశారు.అయితే ప్రభుత్వం ఓ ప్రత్యేక కమిటీని నియమించి అత్యవసరంగా చేపట్టే పనులపై నివేధికను తయారు చేయించగా, కీలకమైన 58 కి.మీ పొడవున చేపట్టాలని సూచించటంతో అంచనా వ్యయం 12 వేలకోట్లకు తగ్గింది. దాంతో విడతల వారిగా చేపట్టేందుకు ప్రభుత్వం జీహెచ్ఎంసీకి అనుమతి ఇచ్చింది. దాంతో 47 చోట్ల కుదించుకుపోయి బాటిల్ నెక్‌గా మారిన15.9 కి.మీ పొడవు నాలాల విస్తరణకు రూ.230 కోట్లతో తొలివిడత పనులు చేపట్టేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు.వాటిలో 40 పనులు ప్రారంభమయ్యాయి. వాటిలో 18 చోట్ల పనులు నత్తనడకన సాగుతుండగా, తొమ్మిది చోట్ల నిలిచిపోయాయి. మరో ఆరు చోట్ల చేపట్టాల్సిన పనులు టెండర్ దశలో ఉన్నాయి. వీటికోసం భూసేకరణ పూర్తి కాకపోవటంతో పనులు ముందుకు సాగని పరిస్థితి ఏర్పడింది.

నాలాల్లో ఉన్న నిర్మాణాల్లో మొత్తం 784 నిర్మాలుండగా కేవలం 184 మాత్రమే తొలగించగలిగారంటే భూ సేకరణలో ఎంత జాప్యం జరుగుతుందో తెలుస్తోంది.అంటే మరో 500 నిర్మాణాలు తొలగించాల్సి ఉంది. మరో 37 నాలాల్లో పూడిక పనులు చేపట్టాల్సి ఉండగా 9 పనులకు మాత్రమే టెండర్లు ఖరారయ్యాయి. మరో 18 పనులకు టెండర్ పిలిచినా వచ్చేవారు కరువవటంతో ఖరారు కావటంలేదు. ఇప్పుడున్న ధరలు గిట్టుబాటు కావటం లేదనే కారణంతోనే కాంట్రాక్టర్లు టెండర్లలో పాల్గొనటం లేదని అధికారులు చెప్తున్నారు. ఇప్పటికైనా ఈ సమస్యను పరిష్కరించి నగరాన్ని ముంపు నుంచి కాపాడ్సిన అవసరం ఎంతైనా ఉంది.

# ఆగమవుతున్న పాలమూరు రైతులు


మహబూబ్ నగర్,: మహాత్మా గాంధీ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ (ఎంజీకేఎల్ఐ) -3, కోయిల్‌సాగర్ సాగునీటి కాల్వలకు ఆఫీసర్లు నీళ్లు బంద్‌చేశారు. రైతులకు ఎలాంటి ఇన్ఫర్మేషన్ ఇవ్వకుండానే నీటి విడుదల ఆపేయడంతో కాలువల పొంటి పంటలేసుకున్నవారు ఆగమవుతున్నారు. మహబూబ్ నగర్‌జిల్లా మిడ్జిల్‌మండలంలో సాధారణ సాగు విస్తీర్ణం 10 వేల ఎకరాలు కాగా, ఈ యాసంగిలో 8 వేల ఎకరాల్లో రైతులు పంటలు సాగు చేస్తున్నారు. ఎంజీకేఎల్ఐ -3 కెనాల్‌ఆధారంగా వాడ్యాల్, మిడ్జిల్, మున్ననూరు, వెలుగోముల, అయ్యవారిపల్లి, కొత్తూరు, గుడిగానిపల్లి, మల్లాపూర్, మాదారం గ్రామాలకు చెందిన రైతులు దాదాపు ఆరు వేల ఎకరాల్లో ప్రధాన పంటగా వరి, పల్లి వేశారు. వరి వేసి నెల రోజులు అవుతోంది. వారం రోజులుగా కెనాల్‌కు నీళ్లు బంద్ పెట్టడంతో రైతులంతా ఆందోళన చెందుతున్నారు. చాలాచోట్ల నీరందక వరి పైరు ఎండిపోతోంది. కొందరు రైతులు డేర్?చేసి బోర్లు వేయిస్తున్నా నీళు పడటం లేదు. పంటల కోసం పెట్టిన పెట్టుబడులతో పాటు బోర్లు వేయించేందుకు వేలల్లో ఖర్చు చేసి అప్పుల పాలవుతున్నారు. పల్లి రైతుల పరిస్థితి కూడా ఇలానే ఉంది. మరో నెల రోజులైతే యాసంగిలో వేసిన పల్లి చేతికి వస్తుంది. ఈ తరుణంలో నీటి విడుదల నిలిపివేయడంతో పంట లాస్?అవుతామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కోయిల్?సాగర్ లెఫ్ట్, రైట్? కెనాల్స్? ?కింద దేవరకద్ర, చిన్నచింతకుంట, నారాయణపేట జిల్లాలోని ధన్వాడ, మరికల్? మండలాల్లో 22 వేల ఎకరాల్లో రైతులు పంటలు సాగు చేస్తున్నారు. ఇక్కడా ప్రధాన పంటలుగా వరి, వేరుశనగ వేశారు. ప్రస్తుతం కోయిల్?సాగర్?లో 16.8 అడుగుల ఎత్తులో నీరు నిల్వ ఉండగా, పది రోజులకోసారి విడుదల చేయాలని ఇటీవల ఐడీబీ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. ఆ మేరకు మూడు రోజుల నుంచి నీళ్లు బంద్?పెట్టారు. మరో వారం తర్వాతే రిజర్వాయర్? లెఫ్ట్? కెనాల్?కు నీటిని విడుదల చేస్తామని ఆఫీసర్లు చెబుతున్నారు. రైట్? కెనాల్?కు రిపేర్ల పేరుతో పూర్తిగా నీటి విడుదల ఆపేశారు. ఈ కెనాల్?కింద ఉన్న రైతులు బోర్ల ఆధారంగా పంటలేసుకున్నారు. అయితే యాసంగి పంటలేసే టైం లేట్?కావడంతో మార్చి చివరి నుంచి ఏప్రిల్?రెండో వారం వరకు వరికి నీటి తడులు అవసరం అవుతాయి. ఇప్పటికే ఎండలు ముదురుతుండటంతో ఏప్రిల్? వరకు గ్రౌండ్? వాటర్?ఉండటం కష్టమేనని రైతులు అంటున్నారు. ఈ నేపథ్యంలో ఆఫీసర్లు మార్చి చివరి వారం నుంచి ఏప్రిల్?వరకు కనీసం మూడు తడులకైనా కుడి కాల్వకు నీళ్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు.నాకు 12 ఎకరాల పొలముంది. ఎంజీకేఎల్ఐ లిఫ్ట్?-3 కాల్వ నుంచి మూడు కిలోమీటర్ల మేర రూ.8 లక్షలు ఖర్చు చేసి పైపులైను వేసిన. 8 ఎకరాల్లో పల్లి, రెండున్నర ఎకరాల్లో వరి, రెండు ఎకరాల్లో బుడమకాయ పంటలేసిన. ఇప్పుడు కాల్వకు నీళ్లు బంద్?పెట్టిన్రు. నాకున్న ఒక బోరు నీరు పంటలకు సరిపోవడం లేదు. కాలువ నీళు ఇయ్యకుంటే దాదాపు రూ.5 లక్షల నష్టం వస్తుంది.

# బ్యాంకులకు 15 వేల కోట్లు



ముంబై, : బ్యాంకుల క్యాపిటల్ -రిజర్వ్ అవసరాలను తీర్చడానికి ప్రభుత్వం వచ్చే నెల వీటికి రూ.15వేల కోట్లను చెల్లించే అవకాశం ఉందని ఫైనాన్స్ మినిస్ట్రీ వర్గాలు తెలిపాయి. ఇప్పటికీ ఆర్థిక ఇబ్బందులతో నెట్టుకొస్తున్న పంజాబ్ అండ్ సింధ్ బ్యాంక్, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలకు ఎక్కువ నిధులు కేటాయిస్తారని తెలుస్తోంది. 2017 ఫైనాన్షియల్ ఇయర్ నుండి ఐదేళ్లలో ప్రభుత్వం పబ్లిక్? సెక్టార్? బ్యాంకులకు (పీఎస్బీ) రూ.3.10 లక్షల కోట్లకుపైగా రీక్యాపిటలైజేషన్ ఫండ్స్? చెల్లించింది. ఈ సంవత్సరం సవరించిన బడ్జెట్ అంచనాలలో వీటికి రూ. 15 వేల కోట్లు కేటాయించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి తమ మూలధన అవసరాల గురించి తెలియజేయాల్సిందిగా ఆర్థిక సేవల విభాగం ప్రభుత్వ రంగ బ్యాంకులను కోరిందని సీనియర్ ఆఫీసర్ ఒకరు చెప్పారు. కేంద్ర ప్రభుత్వం మొదట్లో ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి బ్యాంక్ రీక్యాపిటలైజేషన్ కోసం రూ.20వేల కోట్ల బడ్జెట్ ఇచ్చింది. అయితే పీఎస్బీల ఆర్థిక పరిస్థితులు మెరుగుపడడంతో ఈ మొత్తాన్ని రూ.15వేల కోట్లకు తగ్గించింది. మొండిబాకీలకు ప్రొవిజన్లు పెరగడంతో బలహీనమైన బ్యాంకుల సంఖ్య బాగా తగ్గింది. ఆర్బీఐ ప్రాంప్ట్ కరెక్టివ్ యాక్షన్ (పీసీఏ) ఫ్రేమ్‌వర్క్‌లో ఉన్న బ్యాంకుల సంఖ్య కూడా పడిపోయింది. ఇప్పుడు కేవలం ఒకే బ్యాంకు పీసీఏ ఫ్రేమ్?వర్క్?లో ఉంది. ప్రైవేటీకరణకు రెడీగా ఉన్న ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకుతోపాటు సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకూ నిధులు అందుతాయని తెలుస్తోంది. ఈ ఆర్థిక సంవత్సరంలో మొత్తం 12 ప్రభుత్వ రంగ బ్యాంకులు లాభాలను సంపాదించాయి. 2023 ఫైనాన్షియల్ ఇయర్లో ప్రభుత్వం బ్యాంక్ రీక్యాపిటలైజేషన్ కోసం బడ్జెట్‌ను కేటాయించనప్పటికీ, బ్యాంకుల బ్యాలెన్స్ షీట్లు బలహీనంగా ఉంటే సాయం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. మునుపటి ఆర్థిక సంవత్సరంలో, ప్రభుత్వం ఐదు పీఎస్బీలకు రూ.20వేల కోట్లను ఇచ్చింది.పీసీఏ కింద ఉన్న మూడు బ్యాంకులకు రూ.11,500 కోట్లు ఇచ్చారు. వీటిలో యుకో బ్యాంక్, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

# సెనగ రైతులకు కష్టాలు ఇంతింత కాదయా



నల్గొండ, : యాసంగి పంటలు చేతికందే సమయంలో రైతులకు సమస్యలు చుట్టుముడుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వ్యవసాయ చట్టాలతో యాసంగి నుంచి కొనుగోలు కేంద్రాలు ఉండవని రాష్ట్రప్రభుత్వం స్పష్టం చేసింది. అయితే, గ్రామాల్లో ప్రత్యేకంగా కొనుగోలు కేంద్రాలు లేకపోయినా మార్కెట్ కేంద్రాల్లో పంటలు కొనుగోళ్లు జరుపుతామని పేర్కొంది. ఈ నేపథ్యంలో,, శనగ పంట చేతికొచ్చి సుమారు 20 రోజులు గడుస్తున్నా.. మార్కెట్లో కొనుగోలు కేంద్రాలు ప్రారంభానికి నోచుకోలేదు. రెండు, మూడు రోజులుగా వాతావరణంలో చోటుచేసుకున్న మార్పులతో పంటను ఆరబెట్టిన రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రతేడాదీ మార్క్‌ఫెడ్ నుంచి కొనుగోలు చేస్తారని, కానీ ఈసారి ఇంకా కొనుగోళ్లు ప్రారంభించలేదని రైతులు తెలిపారు. దీన్ని అదునుగా భావించిన వ్యాపారులు.. అందిన కాడికి దండుకుంటున్నారు. శనగ మద్దతు ధర రూ.5100 ఉండగా.. రూ.4000-4200 ధరకు పంటను కొనుగోలు చేసి రైతులను నిలువునా ముంచుతున్నారు. నిజామాబాద్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వరి తర్వాత శనగ పంట అత్యధికంగా సాగవుతున్నది. సుమారు లక్షా నాలుగు వేల ఎకరాల్లో సాగవగా.. నిజామాబాద్‌లో 28 వేల ఎకరాలు, కామారెడ్డిలో సుమారు 76 వేల ఎకరాల్లో శనగ పంట సాగు చేశారు. ప్రస్తుతం పంట చేతికొచ్చి 20-25 రోజులవుతుండటంతో శనగలను ఆరబెట్టి కొనుగోలు కేంద్రాల కోసం రైతులు ఎదురుచూస్తున్నారు. కానీ ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందనా లేదనీ, ఓ పక్క చిరుజల్లులు పడుతున్నాయని చేతికొచ్చిన పంట వర్షానికి తడిసిపోతే తమ పరిస్థితి ఏమిటని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం శనగ పంటకు రూ.5,100ల మద్దతు ధర ప్రకటించింది. కానీ ఇంకా కొనుగోలు కేంద్రాలు మాత్రం ప్రారంభించకపోవడం గమనార్హం. దీనికి తోడు వాతావరణ మార్పులతో చిరుజల్లులు పడుతుండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. దీన్ని ఆసరాగా మలుచుకున్న వ్యాపారులు.. పంటను క్వింటాకు రూ.4000-4200 చెల్లిస్తూ రైతులను నిలువుదోపిడీ చేస్తున్నారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తే క్వింటాకు 1000 చొప్పున మిగిలేదని రైతులు చెబుతున్నారు. గతేడాదితో పోల్చితే పంట దిగుబడి తగ్గిందనీ, గతంలో ఎకరానికి 10-11 క్వింటాళ్ల దిగుబడి రాగా, ఈసారి 6-8 మధ్య వచ్చిందని రైతులు తెలిపారు. ఇటు దిగుబడి లేక, అటు ధర తగ్గి తీవ్రంగా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులకు విన్నవించుకున్నా ఎలాంటి ఫలితం లేకుండా పోతోందని రైతులు ఆవేదన చెందుతున్నారు.

# బీఆర్ఎస్‌లో వర్గపోరు

కరీంనగర్, హుజూరాబాద్ నియోజకవర్గంలో బీఆర్ఎస్‌లో వర్గపోరు నడుస్తోంది. అవినీతి ఆరోపణలపై ఈటలను మంత్రి పదవి నుంచి తొలగించడంతో ఎమ్మెల్యే సభ్యత్వానికి రాజీనామా చేయడం అందరికీ తెలిసిందే. అయితే అనంతరం నిర్వహించిన ఉప ఎన్నికల్లో బీజేపీ నుంచి పోటీ చేసి ఈటల గెలిచిన విషయం విధితమే. అయితే ప్రస్తుతం కమలాపూర్ మండలంలో పార్టీ కార్యకర్తల మధ్య సఖ్యత లేక విభేదాలు తలెత్తుతున్నాయి. పార్టీ నేతల మధ్య వర్గపోరు ఇలాగే కొనసాగితే రాబోయే ఎన్నికల్లో గెలవడం సాధ్యమేనా అంటూ సొంత పార్టీ నాయకులే ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇటీవల జరిగిన ఓ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి సమక్షంలోనే కార్యకర్తలు ఒకరినొకరు దూషించుకున్నారు. ఆయన ఎంత చెప్పినా వినకుండా కుర్చీలు విసురుకున్నారు. అందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో హల్‌చల్ చేయడం ఆశ్చర్యపరిచింది. అంతేకాక ఇతర పార్టీల నుంచి బీఆర్ఎస్‌లో చేరిన నాయకులు పాతవారిపై అజమాయిషి చలాయిస్తున్నారనే పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు. తమను గుర్తించడం లేదని ఎవరికీ చెప్పుకోవాలో తెలియక కిందిస్థాయి నాయకులు మదనపడుతున్నారు.ఇటీవల హుజూరాబాద్ ఉప ఎన్నికల ఎమ్మెల్యే అభ్యర్థి గెల్లు శ్రీనివాస్ యాదవ్‌తో కలిసి పనిచేసిన పార్టీ నాయకులు ఒక వర్గంగా, ఉప ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ నుంచి టీఆర్ఎస్‌లో చేరిన పాడి కౌశిక్ రెడ్డి వర్గం నాయకుల మధ్య వర్గపోరు నడుస్తోంది. ప్రస్తుతం హుజురాబాద్ నియోజకవర్గ పూర్తి బాధ్యతలు కౌశిక్ రెడ్డికి అప్పగించగా నియోజకవర్గంలో పర్యటిస్తూ అందరినీ ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. అయితే ఇటీవల పార్టీలో కొంతమంది నేతలు పార్టీ కోసం మనస్ఫూర్తిగా పనిచేయడం లేదంటూ ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

## నేషనల్ బెస్ట్ సింగర్ అవార్డుకు బొల్ల జయలక్ష్మి ఎంపిక

హైదరాబాద్ : నేషనల్ అవార్డు 2022 సంవత్సరానికి బెస్ట్ సింగర్ గా బొల్ల జయలక్ష్మి ఎంపికైనారు. ఈ మేరకు బహుజన సాహితీ అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ వెల్లడించారు.అవార్డ్ కమిటీ చైర్మన్ నల్ల రాధాకృష్ణ బొల్ల జయలక్ష్మికి ఆహ్వాన పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సి ఎస్సి బిసి మైనారిటీ సాహిత్యాన్ని ముందుకు తీసుకోవడం కోసం బహుజన సాహిత్య అకాడమీ ఎంతో కృషి చేస్తుందని ఇందుకు ప్రతి ఏటా ప్రజా ఉద్యమ కారులకు సంఘ సేవకులకు రచయితలకు కవులకు ఈ అవార్డులను ప్రధాన చేస్తున్నట్లు తెలిపారు. మార్చి 13 వ తేదీన ఆంధ్రప్రదేశ్ లోని తిరుపతిలో జరిగే సౌత్ ఇండియా నేషనల్ కాన్ఫరెన్స్ లో విజయలక్ష్మికి నేషనల్ అవార్డును అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జయలక్ష్మి మాట్లాడుతూ తాను వివిధ కచేరీల ద్వారా ఆలపిస్తున్న గానాన్ని,పాటలను గుర్తించి తనకు బహుజన సాహిత్య అకాడమీ జాతీయ బెస్ట్ సింగర్ అవార్డుకు ఎంపిక చేయడం తనకెంతో ఆనందంగా ఉందని తెలిపారు.

# మహిళల నిరసన

ఏలూరు: కొత్తగా ప్రకటించిన పశ్చిమగోదావరి జిల్లాకు నరసాపురం పట్టణాన్ని జిల్లా కేంద్రం గా చేయాలంటూ మహిళలు ఉప్పు మడులు తొక్కి వినూత్నగా నిరసన తెలిపారు. నర్సాపురం మండలం పీఎం లంక గ్రామంలో వనితా క్లబ్ ఆధ్వర్యంలో మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు డాక్టర్ రాజ్యలక్ష్మి, మరికొంతమంది గంటపాటు మడుల్లో శ్రమదానం చేసి రైతులకు అండగా నిలిచారు.

ఈ సందర్భంగా డాక్టర్ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ నరసాపురం జిల్లా కేంద్రం కాకపోతే రైతుల పరిస్థితి మరింత దయనీయంగా మారే ప్రమాదం ఉందన్నారు . నరసాపురం జిల్లా కేంద్రం అయితే అన్ని శాఖల అధికారులు స్థానికంగా ఉంటారన్నారు. దీనివల్ల చాలా సమస్యలు సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. కావున జిల్లా కేంద్ర కోసం ప్రజలు చేస్తున్న ఉద్యమంలో ఉప్పు రైతులు కూడా పాల్గోవాలని ఆమె పిలుపునిచ్చారు